30న బద్వేలుకు చేరుకోనున్న బస్సు యాత్ర

జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : దేశంలో వ్యవస్థలన్నిటిని నిర్వీర్యం చేస్తూ ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ నియంతృత్వ పోకడలతో పాలిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం నుండి ఈ దేశాన్ని రక్షించాలని ఆ ప్రభుత్వానికి వంత పాడు తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి సమాధి కట్టడా నికి రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ బస్సు యాత్ర చేపట్టిందని ఈ బస్సు యాత్ర కడప జిల్లాలో ఈనెల 30న బద్వేల్ పట్టణంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. శనివారం పోరుమామిళ్ల మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజధాని ఏదో తెలియని అయోమయ పరిస్థితిలో పరిపాలించడం సిగ్గుచేటని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. అంతే కాకుండా ఆంధ్రప్రదేశ్ సంక్షేమం పేరుతో వేలాది కోట్ల అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో కూరుకుపోయారు అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతి పరిశ్రమ ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పి, కారు చౌకగా అమ్ము కోవడం, మోడీ దత్త పుత్రులు అంబానీ, ఆదానిలకు కట్టబెట్టడం, రైల్వే విమానం, బిఎస్ఎన్ఎల్, ఓడరేవులు, ఆయిల్ కంపెనీలు, తంతి తపాలాలు,అన్ని అమ్ము కోవడం నీతిమాలిన పని అన్నారు. కులాలకు మతాల మధ్య ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి ఒకరిపై ఒకరికి ద్వేషాలు పెంచి, హిందూ దేశంగా మార్చాలన్న కక్షపూరిత ధోరణితో, నరేంద్ర మోడీ మరోసారి అధికారంలోకి రావాలని చేస్తున్న తీరు చాలా బాధాకరం అన్నారు. ఈ విధంగా చేస్తున్న పాలక ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలన్న ఆలోచనతో ఈ బస్సు యాత్ర ఈనెల 30వ జరుగు బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన ప్రజలందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ఏరియా కార్యవర్గ సభ్యులు మస్తాన్, రవికుమార్, సుబ్బారెడ్డి, కేశవ, పివి రమణ, సభ్యులు వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన అలవరచుకోవాలి: వేలూరు

విశాలాంధ్ర-పులివెందుల: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన అలవరచుకోవాలని కాంగ్రెస్‌పార్టీ పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి కోరారు. పట్టణ పరిధిలోని కడప-పులివెందుల రహదారి లో ఆర్ఆర్ లౌట్ సమీపంలోని హనుమాన్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావాలు అలవరచుకోవడం వల్ల మనిషికి ప్రశాంతత చేకూరుతుందన్నారు. యోగా, ధ్యానం, వ్యాయామంతో పాటు ఆధ్యాత్మిక భావాలు పెంపొందించుకుంటే సగటు మనిషిలోని మానసిక రుగ్మతలు తొలగిపోతాయన్నారు. మనిషి ఆరోగ్యం కూడా పదిలంగా ఉంటుందన్నారు. దైవసంకల్పం తోడుంటే అన్నిటా విజయం సాధించవచ్చన్నారు. శ్రావణమాసంలో ఆంజనేయస్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

ఉప్పరపల్లిలో వార్డు సభ్యురాలిగా పొట్టా లక్ష్మీలీల ఎన్నిక

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం మండలంలోని ఉప్పరపల్లె 10 వార్డులో జరిగిన త్రిముఖ పోటీలో వార్డు సభ్యురాలిగా 13 ఓట్లతో పొట్టా లక్ష్మీలీల ఎన్నికయినట్లు ప్రిసైడింగ్ అధికారి సి. కుమార రంగయ్య తెలిపారు. 150 ఓట్లకు గాను 47 మంది మహిళలు, 59 మంది పురుషులు ఓటర్లుగా ఉండగా పోలింగ్ ముగిసే సమయానికి 106 ఓట్లు పోలయ్యాయి. అందులో టీడీపీ బలపరిచిన అభ్యర్థి పొట్టా లక్ష్మీలీలకు 56 ఓట్లు రాగా, వైసీపీ బలపరిచిన అభ్యర్థి అన్నిక నీలిమకు 43 ఓట్లు రాగా జనసేన బలపరిచిన అభ్యర్థి రాటాల వెంకట సుబ్బమ్మ కు 05 ఓట్లు వచ్చాయి. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు తెలిపారు.

కాంగ్రెస్‌పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా గోగుల రమేష్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా గోగుల రమేష్ నియమితులయ్యా రు. ఆ మేరకు అధిష్టానం నుంచి అందజేసిన నియామక పత్రాలను ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి అందించారు. రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కృషి చేస్తానన్నారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు, మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి, అసెంబ్లీ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి, సమన్వయ కమిటీ కన్వీనరు నజీర్ అహ్మద్, పులివెందుల రూరల్ అధ్యక్షుడు కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డిలకు అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ నియోజికవర్గ సమావేశం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూ రు మండలంలోని సోములవారి పల్లె పంచాయతీ పెన్నానగర్ ప్రాంతంలో ప్రొద్దుటూరు అసెంబ్లీ కన్వీనర్ సుబ్రహ్మణ్యం శర్మ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజికవర్గం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కన్వీనర్ సుబ్రహ్మణ్యం శర్మ మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజికవర్గంలో ప్రతి మండలానికి 21మంది కమిటీలు వేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే దోపిడీని ఎండగడుతూ డీజిల్, పెట్రోల్, మద్యం, ఇసుక, కరెంట్ చార్జీలు విపరీతంగా పెంచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.500లకే వంట గ్యాస్‌తో పాటు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ ఇంచార్జ్ పీఎమ్‌డీ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రూ.6లక్షలు రుణమాఫీ, రాయలసీమ, కోస్తాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీతో పాటు కడప జిల్లాకు ఉక్కు ఫ్యాక్టరీ విభజన చట్టంలో అమలు కానీ హామీలన్ని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని తెలిపారు. అలాగే ప్రొద్దుటూరు నియోజికవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జీలాని బాష, పఠాన్ మహమ్మద్‌రఫి, ఫిరోజ్‌ఖాన్, విజయకుమార్, సైమాన్, బి.భాస్కర్, పీర్లరషీద్, రామాంజనేయులు, ఖాజాపీర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లీలారాణి పాల్గొన్నారు.

రైతుకు రాష్ట్ర స్థాయి అవార్డు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : గుంటూరు జిల్లా వడ్డేశ్వరం కెఎల్ యూనివర్శిటీ లో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు కు చెందిన ఆదర్శరైతు వెంకటరామరాజు కు సేంద్రియ పండ్లతోటల పెంపకంలో ఏరువాక ఫౌండేషన్ వారి అధ్వర్యంలో స్టేట్ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ అవార్డు అందుకున్నారు. శాలువా ఘనంగా సత్కరించారు.

'పర్సనాలిటీ డెవలప్‌మెంట్ కెరీర్ గైడెన్స్'పై అవగాహన

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కమీషనర్, యువజన సర్వీసుల శాఖ, విజయవాడ వారి ఆదేశాల మేరకు శనవారం కడప నగరం మరియాపురం నందు గల సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాల నందు "పర్సనాలిటీ డెవలప్మెంట్ అండ్ కెరీర్ గైడెన్స్" పై అవగాహనా సదస్సు నిర్వహించినట్లు స్టెప్, ముఖ్య కార్యనిర్వహణాధికారి సి. సాయి గ్రేస్ తెలిపారు. ఈ కార్యక్రమములో భాగముగా, కృషి విజ్ఞాన కేంద్రం, శాస్త్రవేత్త, డా. ప్రశాంతి మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసం అనగా ప్రతి ఒక్కరు మంచి అలవాట్లతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని, తదుపరి వారి యొక్క మనస్సు చదువు, కళలు, క్రీడలు పట్ల ఏకాగ్రత కలిగి మంచి ఉన్నత స్థితికి ఎదగాలని కోరుతూ, దేశ జనాభాలో యువత 33 శాతం వున్నదని, ప్రపంచంలో ఏ ఇతర దేశంలో యువత ఇంత శాతం లేదని తెలిపారు. అనంతరం స్టెప్, ముఖ్య కార్యనిర్వహణాధికారి సి. సాయి గ్రేస్ మాట్లాడుతూ పదవ తరగతి తరువాత త్వరగా స్థిరపడాలనుకునే విద్యార్థులు సానుకూల దృక్పథంతో, ఓర్పు సహనంతో వారికి తగ్గ జాబ్ ఓరియంటెడ్ కోర్సులు ఎంచుకొని భవిష్యతు కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు దాదాపు 355 మందితో పాటు కళాశాల కరెస్పాండంట్, ఆరోగ్య స్వామి, ప్రిన్సిపాల్, మూర్తి, స్టెప్ మేనేజరు వి.వి. సుబ్బరాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. డిపార్ట్మెంట్ ఆఫ్ ఫోటోగ్రఫీ కోఆర్డినేటర్ ఎంఆర్‌సీ సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్లో జ్యోతి ప్రజ్వలన చేసి వైస్ చాన్సలర్ ఆచార్య బి ఆంజనేయ ప్రసాద్ ప్రారంభించారు. అనంతరం ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ దాగుర్రే చిత్రపటానికి పూలమాలవేసి గౌరవం ప్రకటించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ చారిత్రక వాస్తవాలను అనుభూతులను అందించేదే ఫోటోగ్రఫీ అని ఇది మానవాళికి ఒక వరమన్నారు. అలాగే. ఫోటోగ్రఫీ మన జీవితంలో విడదీయరాని భాగమని అన్నారు. ఫోటోగ్రాఫర్లు సెల్ఫీలు తీసుకోవడం నుండి యుద్ధాలు మరియు మానవ హక్కుల ఉల్లంఘనలకు డాక్యుమెంట్ చేయడం వరకు వివిధ మార్గాల్లో మాధ్యమాన్ని ఉపయోగిస్తున్నారన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఫోటోగ్రఫీ కోర్సును డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో ప్రవేశపెట్టడం రాష్ట్ర విద్యార్థులకు గొప్ప వరమన్నారు. పెద్ద నగరానికి పరిమితమైన ఈ కోర్సు నేడు కడప విద్యార్థులకు అందుబాటులో ఉండడం ఒక వరమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రముఖ ఫోటో ఆర్టిస్ట్ శ్రీ ఎల్లేశ్వరరావు గారు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది కళ, క్రాఫ్ట్, సైన్స్ మరియు చరిత్ర అని అన్నారు. అలాగే చారిత్రాత్మక సంఘటనల డాక్యుమెంటేషన్ నుండి వ్యక్తిగత మోడల్ వరకు మాధ్యమం ఎలా అభివృద్ధి చెందిందో గుర్తించడానికి కూడా ఈరోజు ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు కొన్ని నెలల పాటు తీసిన చిత్రాలను ఎంపిక చేసి బహుమతులు అండ్ సర్టిఫికెట్స్ వీసీ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రాజేష్‌కుమార్ రెడ్డి, మీడియా ప్రతినిధులు,ఫోటోగ్రఫీ డిపార్ట్మెంట్ అధ్యాపకులు, తదితర అధ్యాపక, అధ్యాపకేతర, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయం గెలించింది

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : శ్రీనివాస రెడ్డిపై పెట్టిన అక్రమ కేసులుపై తదుపరి ఆదేశాల వరుకు ఏటువంటి చర్యలు తీసుకోవద్దని హై కోర్టు ఆదేశాలు ఇచ్చింది. అంగళ్లులో జరిగిన అల్లర్ల కేసులో టీడీపీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుతో పాటు 307 కేసులో ఇరికించబడిన రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డికి సంబంధించిన కేసు పైన హైకోర్టులో స్క్వాష్ పిటిషన్ పైన వాదనలు పూర్తి. లేని మనిషి పైన కేసు ఎలా పెట్టారని అడిషనల్ అడ్వకేట్ జనరల్‌ని ప్రశ్నించిన హై కోర్ట్ బెంచ్. శ్రీనివాస రెడ్డిపై తదుపరి ఆదేశాలు వరుకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దన్న హై కోర్టు. ఈ రాష్ట్రంలో న్యాయస్థానాల వల్లనే నిర్దోషులు అధర్మబద్ధంగా పెడుతున్న అక్రమ కేసులపై పోరాడగలగుతున్నారు. వైసిపి నాయకులు ఎన్ని అక్రమ కేసులు పెట్టుకున్న చివరకు న్యాయం గెలుస్తుంది.

రెండు వార్డులు ఏకగ్రీవం

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 2 పంచా యతీ వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లేబాకు గ్రామంలో 3 వ వార్డులో నాగి వెంకట సుబ్బయ్య టీడీపీ మద్దతుతో ఏకగ్రీవ విజయం సాధించారు. పాటూ రు గ్రామంలో 1 వ వార్డులో పసుపులేటి సౌజన్య స్వతంత్ర అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రిటర్నింగ్ అధికారి, ఎంపీడీవో సౌభాగ్యమ్మ చేతుల మీదుగా ధృవపత్రాన్ని అందుకున్నారు. పాటూరు పదో వార్డుకు ఎవరు పోటీ చేయకపోవడంతో ఎన్నిక జరగలేదు.

ఘనంగా శ్రీవారి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం పెద్దరంగాపురం గ్రామంలో శనివారం శ్రీవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో గజ్జల వెంకటేశ్వరరెడ్డి జ్ఞాపకార్థం అతని తల్లిదండ్రులు లక్ష్మి కళావతి, వెంకటసూరారెడ్డి, పెద్దమ్మ పెదనాన్న లక్ష్మిదేవి, వెంగళరెడ్డిలు సొంత ఖర్చులతో నిర్మించిన ఆలయంలో శాస్త్రోక్తంగా వేద పండితుల మంత్రోచ్చారణలతో శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం స్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలాగే అక్కడే నూతనంగా నిర్మించనున్న అంకాలమ్మ దేవాలయానికి భూమిపూజ నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలను ఘనంగా సత్కరించారు. తర్వాత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. విశేష సంఖ్యలో భక్తులు కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

అందరికి అందుబాటులో అమృత ఆసుపత్రి

విశాలాంధ్ర-పీలేరు:- పట్టణంలోని ఎస్వి డీలక్స్ రోడ్డులో నూతనంగా శనివారం చిన్నపిల్లల, మరియు జనరల్ అమృత ఆసుపత్రి ప్రారంభోత్సవం జరిగింది. ఈప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా స్విమ్స్ మాజీ డైరెక్టర్,మరియు వైస్ ఛాన్సలర్ డా:వెంగమ్మ పాల్గొన్నారు. వారి చేతులమీదుగా అమృత ఆసుపత్రిని ఘనంగా ప్రారంభించారు.డా: వెంగమ్మకి వైద్యసిబ్బంది ఘనంగా శాలువాలతో సన్మానించారు. వైద్యులు డా:రామాంజ నేయ, డా:కళ్యాణ్ మాట్లాడుతూ,పుట్టుకతో వచ్చు పచ్చ కామెర్లకు ఫోటోతెరఫీ,ఇంక్యుబేటర్ సదుపాయం, నైబ్యూ లైజర్ సిపిఏపి సదుపాయం చిన్నపిల్లల మరియు జనరల్ అమృత ఆసుపత్రి నందు చిన్నపిల్లలతో పాటు, రోగులకు అందరికి ల్యాబ్ పరీక్షల సౌకర్యం, ఐసీయూ ,ఎక్సరే,ఈసీజీ ,పీడి యాట్రిక్ అండ్అడల్ట్ స్పెషల్ రూమ్, సెంట్రల్‌ఆక్సిజన్ ఫెసిలిటి, నెబులైజేషన్, వెంటిలేటర్ సౌకర్యం, అన్నిరకాల వైద్యం అందుబాటులో ఉంటుందని వైద్యులు తెలిపారు. అన్నిరకాలటీకాలు, వ్యాక్సినేషన్, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ లాంటి వ్యాధులకు చికిత్స అందిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మండల ప్రెసిడెంట్ డా: చంద్రశేఖర్,డాక్టర్ కుప్పం రామలక్ష్మి,, తదితర వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

భక్తులకు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేయడం ఎంతో శుభదాయకం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రహదారిపై ప్రయాణించే భక్తుల కొరకు రెడ్డి అన్నదాన నిలయం ఏర్పాటు చేయడం ఎంతో శుభదాయకమని కడప అన్నమయ్య జిల్లాల జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి అన్నారు. శనివారం నాడు రెండవ అయోధ్యగా పేరుగాంచిన శ్రీ ఒంటిమిట్ట కోదండ రామాలయం పరిధిలో నడింపల్లి వద్ద జాతీయ రహదారిపై రామభక్తులు, యాత్రికుల కొరకు రెడ్డి అన్న ప్రసాద నిలయం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి ఆయన స్వస్థలతో రెడ్డి అన్నప్రసాదని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు యోగేశ్వర్ రెడ్డి, రాజగూడుపల్లి ఎంపీటీసీ అభ్యర్థి నల్లగొండ సుబ్బారెడ్డి, మేకపాటి నందకిషోర్ రెడ్డి, జడ్పీ హైస్కూల్ ఛైర్మన్ షేక్ అజ్మతుల్లా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి హాజరు కాగా అన్నప్రసాద నిర్వాహకులు టి శివారెడ్డి, నిత్యానంద రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తిరుమలకు వెళ్లే వారికి అన్నప్రసాదాలు వసతి సౌకర్యం ఏర్పాటు చేయడం, ఉచిత కళ్యాణమండపం ఏర్పాటు చేయడం జరుగుతుందని గోవుల రక్షణ కొరకు గోమాత నిలయం ఏర్పాటు చేయడం దేశ వాలి వంటలకు ప్రాముఖ్యత ఇవ్వడం అయ్యప్ప భక్తులకు భిక్షా ఏర్పాటు చేసి వసతి కల్పించడం జరుగుతుందని అలాగే ఆత్మ బంధువులు అందరికీ ఆకలి తీర్చడమే రెడ్డి అన్న ప్రసాదం నిలయం ముఖ్య ఉద్దేశమని కులమతాల కతీతంగా ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు నిత్యానంద రెడ్డి అన్నారు.

శ్రీబాలశివ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరులోని వనిపెంట రోడ్డులో ఉన్నటువంటి శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యా సంస్థల అధినేత శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ స్వామి ముఖ్య అతిథిగా విచ్చేయడం జరిగింది. స్వామీజీకి కళాశాల ప్రిన్సిపల్ ఎస్ బి సురేష్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వైస్ ప్రిన్సిపాల్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మరియు లెక్చరర్ల బృందంతో బాల శివ యోగేంద్ర మహారాజ్ స్వామీజీకి దృశలువ పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి స్వామీజీ మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలకడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థుల మధ్య ఎటువంటి ర్యాగింగ్ లేకుండా అందరూ అన్నదమ్ములు అక్కచెల్లెళ్ల మాధురి కలిసిమెలిసి ఒక కుటుంబం గా ఉండాలని విద్యార్థి చదువులతో పాటు సంస్కారవంతమైన బాధ్యత ఎంతో ముఖ్యమని అటు కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చే విధంగా భవిష్యత్తులో స్థిరపడాలని కళాశాల ప్రాంగనంలోకి నూతనంగా అడుగిడిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఇక నుండి మనం కలిసి మన విద్యా ప్రయానాన్ని కనసాగించబోతున్నాం అని జీవితం అనేది ఒక అంతులేని ప్రయానం ఈ ప్రయానంలో ఎన్నో మైలు రాళ్ళు దాటుతాం ఇది మనకు ఒక మరచిపోలేని మైలురాయిగా నిలవాలని కాంక్షిద్దాం.సత్ప్రవర్తనతో తోటి విద్యార్థుల పట్ల స్నేహ భావంతో మెలుగుదాం.మన కళాశాల నిబంధనలను పాటిస్తూ, క్రమశిక్షణతో, ఉన్నతమయిన విద్యాబుద్ధులు నేర్చుకోని మనమందరం జీవితంలో ఉన్నత శిఖరాలధిరోహించాలని ఆశిస్తూ నా ఉపన్యాసాన్ని ముగిస్తున్నాను అని తెలపడం జరిగింది. భోజనాలు ముగించుకుని కల్చరల్ ఆక్టివిటీలో నృత్యాలతో సెల్ఫీ ఫోటోలతో అలరించిన విద్యార్థులు రెండు రోజుల నుంచి జరిగిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ప్రైజులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వేణుగోపాల్ నాయక్, నవీన్, విజయ్ కుమార్, గంగులయ్య, శేఖర్, సురేంద్ర, మహబూబ్ బాషా, ప్రసాద్ రెడ్డి, దస్తగిరి, భవాని, కళ్యాణి, కృష్ణ నాయక్, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రులలో అత్యంత ధనవంతుడు వైఎస్ జగన్: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ అత్యంత ధనవంతుడని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపాలో సామాన్యునికి, మధ్యతరగతి వారికి చోటులే దన్నారు. కేవలం కోటీశ్వరులకు, బిలియనీర్లకు మాత్ర మే చోటు.ఉన్న దని స్పష్టమైందన్నా రు. 2019 ఎన్నికల ఆఫిడవిట్ ప్రకారం అప్పుడు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాలేదు అప్పటికే దేశంలోని ముఖ్యమంత్రులందరిలో అత్యంత ధనవంతుడు జగన్ అన్నారు. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం ఆస్తి 370 కోట్లు రూపాయలు అప్పట్లో అఫిడవిట్ ప్రకారం పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆస్తి విలువ 15 లక్షలు రూపాయలు అన్నారు. వైకాపాకు చెందిన 9 మంది రాజ్య సభ సభ్యులు కోటీశ్వరులేనని. ఇందులో 4 గురు బిలియనీర్లు. అయోధ్య రామిరెడ్డి మొత్తం రాజ్య సభ సభ్యుల్లో అత్యంత ధనవంతుల్లో 2వ వాడు.అయినా తనది పేదల పార్టీ అని జగన్ చెప్పడం విడ్డూరం.ఉందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం లో ల్యాండ్,శాండ్, వైన్, మైన్,ఎర్ర చందనం.ఎర్ర మట్టి,సబ్సిడీ బియ్యం మాఫియాలు స్వైరవిహారం చేస్తున్నాయని ఆరోపించారు. ఇసుక తో సహా ప్రకృతి వనరులన్నీ దోపిడీకి గురవుతున్నాయన్నారు. జగన్ పాలన లో మహిళా సాధికారత మసక బారిందని. అమ్మ ఒడి నాన్న బుడ్డికి చాలడం లేదన్నారు. అమ్మహస్తం, బంగారు తల్లి పథకాలు రద్దు చేయడం దారుణమన్నారు. డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ పథకం 5 లక్షల రూపాయలనుంచి 3 లక్షల రూపాయలకు తగ్గించిందన్నారు. తల్లికి, చిన్నమ్మ సౌభాగ్యమ్మకు, చెల్లెళ్ళు షర్మిలకు,సునీతకు న్యాయం చేయని ముఖ్య మంత్రి మహిళా సాధికారితకు కృషి చేస్తాడా అని ఎలా నమ్మాలి అని తులసి రెడ్డి ప్రశ్నించారు.

చేనేతలు, హస్తకళలు సమైక్య జీవన సౌందర్యానికి ప్రతీకలు

డిప్యూటీసీఎం అంజాద్ బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రపంచ దేశాలకే నాగరికతను నేర్పిన భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు నేడు పాశ్చాత్య విష సంస్కృతి కి బలైపోకుండా మన దేశ సంస్కృతి, సాంప్రదాయల మేళవింపు గల వారసత్వ కళలకు జీవంపోస్తూ దేశ సంస్కృతి లో అంతర్భాగమైన చేనేతలు, హస్తకళలు సమైక్య జీవన సౌందర్యానికి ప్రతీకలు అని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా అన్నారు. శనివారం స్థానిక కళాక్షేత్రంలో కళాభారతి అధ్యక్షులు జెల్ల సత్యనారాయణ, సహాయకార్యదర్శి శనిగరం కిషోర్ లు ఏర్పాటు చేసిన కళాభారతి చేనేత హస్తకళల మేళా ను ఆయన ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అగ్గిపెట్టెలో పట్టు చీరను మలచిన అద్భుతమైన కళా నైపుణ్యం కలిగిన కళాకా రులు తయారు చేసిన చేనేత వస్త్రాలు, హస్తకళలను ప్రజలు ఆదరించాలని ఆయన తెలిపారు. అనంతరం కళాభారతి అధ్యక్షు లు జెల్ల సత్యనారాయణ మాట్లాడుతూ చేనేత, హస్తకళల ను కడప ప్రజలకు అందుబాటులోకి తెచ్చి, ఒక ప్రదర్శనను (ఎగ్జిబిషన్) ఏర్పాటు చేసి విక్రయాలు జరుపుతున్నా మన్నారు. ఈ నెల 19 వ తేదీ నుండి సెప్టెంబర్ 10 వ తేదీ వరకు ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ప్రదర్శనల ద్వారా ప్రత్యక్షంగా దాదాపు వందమంది, పరోక్షంగా వందలాది కుటుంబాలు జీవనోపాధిని పొందుతున్నా రన్నారు. కడప జిల్లా ప్రజలు చేనేత హస్త కలలను ఆదరించాలని ఆయన కోరారు.

మున్సిపల్ కమీషనర్‌గా బి.మఠం వాసి రమ్యకీర్తన

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిదిలోని సోమిరెడ్డిపల్లెలోని నర్సంరెడ్డిపల్లె గ్రామానికి చెందిన పోచంరెడ్డి తిలమలరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు సోమిరెడ్డిపల్లె సర్పంచ్ మాజీ శ్రీదేవమ్మగార్ల చిన్న కుమారుడు రామచంద్రారెడ్డి సతీమణి పోచంరెడ్డి రమ్యకీర్తన ఏపీపీఎస్సీ గ్రూప్‌లో ర్యాంక్ సాధించింది. రమ్యకీర్తన హైదరాబాద్‌లో బీటెక్ పూర్తి చేసి ఐసీఐసీఐ బ్యాంక్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ గ్రూప్‌వన్‌లో ఉత్తమ ఫలితం సాధించింది. తమ గ్రామ వాసి మున్సిపల్ కమీషనర్‌గా కావడంతో సోమిరెడ్డిపల్లె ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పోచంరెడ్డి వారి కుటుంబం ప్రజల సహకారాలు అందిస్తుంటారని, తిరుమల రెడ్డి శ్రీదేదమ్మ రెండో కుమారుడు పోచంరెడ్డి సుదర్శన్ రెడ్డి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో తనవంతు సేవా చేసేవాడని, తాను రాష్ట్రంలో రెడ్డి కార్పోరేషన్ డైరెక్టర్‌గా పదవిలో ఉంటున్నారని అన్నారు.

కొత్తపల్లె పంచాయతీలో ప్రశాంతంగా ఓటింగ్ 48ఓట్లతో కొనిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి విజయం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని 13వ వార్డుకు జరిగిన ఎన్నికల్లో సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి కుమా రుడు కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి తన ప్రత్యర్థి పేరం బ్రహ్మానందరెడ్డిపై 48ఓట్ల తో విజయం సాధించారు. శనివారం ఉదయం 7గంటల నుండి ఉత్కంఠంగా కొనసాగిన పోలింగ్ 80.3శాతం నమోదు అయ్యింది. వార్డులో మొత్తం 1172ఓట్లకు గాను 942ఓట్లు పోలయ్యాయి. అందులో కొనిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డికు 479ఓట్లు రాగా ప్రత్యర్థి బ్రహ్మానం దరెడ్డికి 431 ఓట్లు పోలయ్యాయి. దీంతో కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి 48ఓట్ల తో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ధృవీకరణ పత్రాన్ని అంద చేశారు. ఈ ఉప ఎన్నిక ప్రశాంతంగా జరిగేందుకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఏఎస్సీ ప్రేరణకుమార్ ఆధ్వర్యంలో ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటుచేశారు. వార్డు మెంబర్‌గా అఖంగ విజయానికి సహకరించిన ప్రజలకు, తోటి కార్యకర్తలకు అంకితం చేస్తున్నట్లు కొనిరెడ్డి హర్శవర్ధన్ రెడ్డి తెలిపారు.

వార్డు ఉప ఎన్నికల్లో విజయంపై ఎమ్మెల్యే అభినందనలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : లక్కిరెడ్డిపల్లె పంచాయతీ రెండో వార్డ్ మెంబర్ కు జరిగిన ఉప ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అయిన షేక్ మాబున్నీసా 49 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడంతో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి తో పాటు కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఉపసర్పంచ్ రాజారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షాజహాన్ లను రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి వారిని దుశ్శాలు వాలలతో సన్మానించి అభినందించారు. మా బున్నీసా విజయానికి కృషిచేసిన నాయకులు, ప్రతి కార్యకర్తకు అభినందనలు తెలియజేశారు. 2024లో జరగబోయే సాధారణ ఎన్నికల్లో మళ్లీ మనం జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలం టే , ఇప్పటి నుండే ప్రతి కార్యకర్త ,నాయకులు సైనికుల్లా పనిచేస్తే విజయ తీరాలకు చేరుకోవచ్చునన్నారు. అనంతరం లక్కిరెడ్డిపల్లికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిని గజమాల వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు , వైఎస్ఆర్సిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

జోన్-పరిధిలో స్టాఫ్ నర్స్‌లకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర-కడప : రీజనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కడప ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం పరిధిలో స్టాఫ్ నర్స్ లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. శంకరాపురంలోని నూర్జహాన్ ఫంక్షన్ హాల్ లో కౌన్సెలింగ్ జరిగిందని రీజనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ శుక్రవారం విశాలాంధ్రతో మాట్లాడుతూ తెలిపారు. వారు మాట్లాడుతూ మొదటి రోజు 118 మంది స్టాఫ్ నర్స్ లకు కౌన్సెలింగ్ నిర్వహిం చామని తెలిపారు. ఈ కౌన్సిలింగ్ రీజినల్ పరిధిలో కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు, అనంతపురం, సత్యసాయి, నంద్యాల, కర్నూలు జిల్లాల పరిధిలోని స్టాఫ్ నర్స్ లకు కౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపారు. 13 మంది ఫిమేల్ మల్టి పర్పస్ హెల్త్ సర్వీస్ (ఎంపిహెచ్ఎస్) నుండి పబ్లిక్ హెల్త్ సర్వీస్ (పి హెచ్ ఎన్) గా పదోన్నతి పొందారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం, ఆఫీస్ సూపరింటెం డెంట్లు గోపాల్ రెడ్డి ,వెంకట సుబ్బమ్మ , సీనియర్ అసిస్టెంట్లు అతావుల్లా ,బత్తినయ్య, వనీసా, సతీష్, బాబురావు, జె .ఎస్.ప్రసాద్,ఏ యెస్ ఓ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



భక్తి శ్రద్ధలతో సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 12వ డివిజన్ ఫకీర్ పల్లె నందు నూతనంగా ఏర్పాటైన సీతారాముల దేవాలయం ప్రారంభోత్సవం అయింది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులు గా ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, మేయర్ సురేష్ బాబు, 12 వ డివిజన్ కార్పొరేటర్ సానపు రెడ్డి శివకోటిరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మీ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా కాలం నుండి ఎంతో కష్టపడి ఏర్పాటు చేసుకున్నటువంటి సీతారాముల దేవస్థానం ప్రారంభించు కోవడం సంతోషంగా ఉందన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ సీతారాముల దేవాలయం ఇక్కడ ఏర్పాటు చేసేందుకు ఎన్నో ఇబ్బందులు వచ్చినప్పటికీ ఆ దేవుడి దయవల్ల దేవాలయాన్ని పూర్తి చేసుకోగలిగామని తెలిపారు. దేవాలయం పూర్తి చేసుకున్న సందర్భంగా సీతారాముల కళ్యాణం ఏర్పాటు చేయడం ఇందులో గ్రామస్తులమందరం పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. దేవాలయానికి చేయూతనందించిన ప్రతి నాయకుడికి ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

నిరుద్యోగ సమస్యపై యువత ఉద్యమించాలి

ఏఐవైఎఫ్ నగర సమావేశంలో మాజీ రాష్ట్ర నాయకులు వెంకటశివ

విశాలాంధ్ర-కడప బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భర్తీలో దోబూచులాడుతూ, పారిశ్రా మిక అభివృద్ధిని పట్టించుకోక పోవడం వలన యువతకు అన్యాయం జరుగుతున్నదని దీనిపై యువత సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐవైఎఫ్ మాజీ నాయకులు వెంకటశివ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.దస్తగిరి, వి.గంగా సురేష్‌లు అన్నారు. శనివారం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏఐవైఎఫ్ నగర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ, ఇంజనీరింగ్, ఏంబిఏ, ఎంసిఏ, పీజీలు పూర్తి చేసుకొని ఉద్యోగాలా కోసం ఎదురు చూస్తున్నారని కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అరకొర ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రకటనాలకే పరిమితం అవుతుందన్నారు. రాష్ట్రంలో వేలాది ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా వున్నా అతి తక్కువ ఉద్యోగాలు చూపుతూ నోటిఫికేషన్‌లు ఇస్తుందన్నారు. కాంట్రాక్టు లెక్చరర్లను పర్మనెంట్ చేయడం ప్రభుత్వ ఎన్నికల కోసమేనని, పోలిటెక్నిక్, జూనియర్, డిగ్రీ కాలేజీలల్లో లెక్చరర్ పోస్టు భర్తీ చేస్తారని రాష్ట్రంలో వేలాది మంది ఎదురు చూస్తుండగా ప్రభుత్వ కాంట్రాక్టు లెక్చరర్‌లను రెగ్యులర్ చేయడం దారుణం అన్నారు. కాంట్రాక్టు లెక్చరర్‌లకు రెగ్యులర్ నోటిఫికేషన్‌లో వెయిటేజీ ఇచ్చి అందరికి కామన్ ఎగ్జామ్స్ పెట్టి ఉంటే ప్రతిభ గల వారికి న్యాయం జరిగేదన్నారు. ఇదంతా ఎన్నికల కోసం ప్రభుత్వం చేస్తుందన్నారు. ఇంకా రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిని ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టిందన్నారు. ఆఖరికి ఉన్న రాష్ట్రానికే తలమానికమైన విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేట్ చేస్తుంటే కేంద్ర ప్రభుత్వానికే మద్దతు ఇస్తున్నా దారుణమైన పరిస్థితి, రాష్ట్ర విభజన చట్టంలోని కడప ఉక్కు పరిశ్రమను నిర్మించలేమని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేని స్థితిలో ఉందన్నారు. ఇప్పటికైనా యువత మేల్కొని ఉద్యమించాలన్నారు.

కడప నగర నూతన కమిటీ ఎన్నిక: ఏఐవైఎఫ్ కడప నగర సమావేశం శనివారం సీపీఐ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో నగర అధ్యక్షులుగా సి.శివ నాగేంద్ర, కార్యదర్శిగా యస్‌కె మైనుద్దీన్‌ను ఎన్నుకోవడం జరిగింది. నగర కమిటీలో ఉపాధ్యక్షులుగా బి.సంజీవ్, పి.నాగార్జున, హసన్ షరీఫ్, చంద్రశేఖర్, ఇమ్రాన్ షరీఫ్, దేవా రాహుల్, సహాయ కార్యదర్శులుగా సురేష్, ఎం.చైతన్య, ఇనాయత్, హుస్సేన్, కార్తీక్, ఖాజాతో పాటు మరో 18 మందిని సమితి సభ్యులుగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.దస్తగిరి, వి.గంగా సురేష్ తెలిపారు.

నారాయణ స్కూల్లో ట్విన్నింగ్ డ్రెస్ కాంపిటీషన్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న నారాయణ స్కూల్లో శనివారం ఉదయం ట్విన్నింగ్ డ్రెస్ కాంపిటీషన్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ గీతా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థులు ఒకే కలర్ బట్టలు ధరించి పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం పేరెంట్స్ మాట్లాడుతు ఇలా స్కూలులో పిల్లలతో కలసి పాల్గొనటంపై ఆనందం వ్యక్తం చేశారు. తమ పిల్లలతో కలసి పాల్గొనే అవకాశం కల్పించిన నారాయణ స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. పేరెంట్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారికి ప్రిన్సిపాల్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, టీచర్స్ పాల్గొన్నారు.

బయనపల్లి 9వ వార్డు ఏకగ్రీవం

విశాలాంధ్ర - చెన్నూరు : చెన్నూరులోని బయనపల్లి గ్రామంలో 9వ వార్డు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ శకుంతల తెలిపారు. 9వ వార్డు వార్డు మెంబర్ చనిపోవడంతో ఆ వార్డుకు ఎలక్షన్ జరపమని నోటీసులు ప్రభుత్వం ఇవ్వడంతో, ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కావడం జరిగింది. కావున తొమ్మిదవ వార్డుకు ఏకగ్రీవంగా తుంగా కుమారి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిని శకుంతల తెలిపారు. ఆమె భర్త తుంగా చంద్ర యాదవ్ బయనపల్లి గ్రామ సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. భర్త సర్పంచ్‌గా భార్య వార్డు మెంబర్‌గా ఎన్నిక కావడం పట్ల కొండపేట గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

2వ వార్డు సభ్యురాలిగా బోడిచర్ల భాగ్యలక్ష్మి ఎన్నిక

విశాలాంధ్ర-సిద్దవటం : మండలంలోని మాధవరం-1లో 2 వార్డుకు జరిగిన ఎన్నికలో 26 ఓట్లతో టీడీపీ బలపరిచిన అభ్యర్థి బోడిచర్ల భాగ్యలక్ష్మి గెలుపొందినట్లు ప్రిసైడింగ్ అధికారి వి. శ్రీధర్, రిటర్నింగ్ అధికారి రమేష్ రెడ్డిలు తెలిపారు. మాధవరం -1 గ్రామ పంచాయతీ 2వ వార్డులో 417 ఓట్లకు గాను 190 మంది మహిళలు, 227 మంది పురుషులు ఓటర్లుగా ఉన్నరన్నారు. పోలింగ్ ముగిసే సమయానికి 309 ఓట్లు పోలయ్యాయన్నారు. టీడీపీ బలపరిచిన అభ్యర్థి బోడిచర్ల భాగ్యలక్ష్మికి 166 ఓట్లు రాగా, వైసీపీ బలపరిచిన మామిళ్ల వెంకట లక్షుమ్మ (ఎం.ఆర్) 140 కు ఓట్లు వచ్చాయని వారు తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘట నలు తలెత్తకుండా కడప డిఎస్పీ షరీఫ్ ఆధ్వర్యంలో ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు ఆధ్వర్యంలో సిద్దవటం, ఒంటిమిట్ట ఎస్సైలు లక్ష్మీ నారాయణ, మధుసూదన్ రావు పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

భక్తులతో కిక్కిరిసిన గండిక్షేత్రం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ చక్రాయపేట మండల పరిధిలోని గండిక్షేత్రం శనివారం భక్తులతో కిక్కిరిసింది. శ్రావణ తొలి శనివారం కావడంతో భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చి వీరాంజనేయస్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఏటా గండిక్షేత్రంలో వీరాంజనేయ స్వామి వారికి నాలుగు వారాల పాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ క్రమం లో ఈ నెల 17 నుంచి శ్రావణ మాసోత్సవాలు ప్రారంభమ య్యాయి. ఇక రెండు, మూడు, నాలుగు వారాలు ఉత్సవాలను జరుగనున్నట్లు ఈవో ముకుందరెడ్డి తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. మిగిలిన శనివారాలు కూడా ఇదే తరహాలో భక్తుల తొక్కిసలాట లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, అందుకు భక్తులు కూడా సహకరించాలని ఆయన కోరారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-కడప వైవీయూ : విశ్వవిద్యాలయం కల్పించే ఉద్యోగ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పైకి ఎదగాలని ప్రధానాచార్యులు ఎస్.రఘునాథ్‌రెడ్డి అన్నారు. వైవీయూ ప్లేస్మెంట్స్ సెల్ ఆధ్వర్యంలో దివిస్ లేబోరేటరీ సంస్థ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ శనివారం నిర్వహించారు. డ్రైవ్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ ప్రధానాచార్యులు ఎస్.రఘునాథ్రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు సంస్థ తనదిగా భావించి విధులు నిర్వర్తించాలన్నారు. అప్పుడే అత్యున్నత స్థాయికి మీరు చేరుకుంటారని ఉదాహరణలతో వివరించారు. దివిస్ లేబరేటరీ సంస్థ ఎంపికలకు రావడం పట్ల అకడమిక్ అఫైర్స్ డీన్ ఆచార్య ఏజీ దాము సంతోషం వ్యక్తం చేశారు. సంస్థ మానవ వనరుల విభాగం ప్రతినిధులు రవి, నవీన్ మాట్లాడుతూ సంస్థలో ఉద్యోగం చేయడం వల్ల లభించే అవకాశాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు రాత పరీక్ష ముఖాముఖి నిర్వహించారు. ఫలితాలను తర్వాత విడుదల చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్‌సెల్ సంచాలకులు ఆచార్య ఎల్‌వి రెడ్డి, సహా ఆచార్యులు డాక్టర్ టి.చంద్ర శేఖర్, డాక్టర్ మాధవరెడ్డి, రసాయన శాస్త్రం, మైక్రోబయాలజీ విభాగ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల డిగ్రీ విద్యార్థులకు అడ్వాన్స్ సప్లి నిర్వహించాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల ఆర్ట్స్ కళాశా లలో వందలాది మంది విద్యార్థులు చదువుకుంటున్న తరుణంలో అనివార్య కారణాలవల్ల విద్యార్థులు అర్ధాంతరంగా మధ్యలోనే డిగ్రీని వదిలి వివిధ రూపాల్లో పని చేసుకుంటున్నారని అలాంటి విద్యార్థులందరికీ ఒకసారి అవకాశం కల్పించి పరీక్షలు నిర్వహించడం ద్వారా జిల్లాలో వందలాది మంది విద్యార్థులకు డిగ్రీలు అందుతాయని వారి భవిష్యత్తు శాస్త్ర సాంకేతిక రంగాలలో ఉన్న అవకాశాలకు ఈ డిగ్రీ పట్టాతో తమ స్థితిగతులు మారతాయని వెంటనే ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆలోచించి విద్యార్థులందరికీ వన్ టైం సెటిల్మెంట్ పేరుతో 2017 నుండి విద్యార్థులందరికీ పరీక్షలు నిర్వహించడం ద్వారా చివరి సారిగా తమ యొక్క ప్రతిభను పరీక్షల్లో కనబరిచి డిగ్రీ పట్టాను పొందే విధంగా పరీక్షలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.వలరాజు,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేంద్ర, యూత్ కాంగ్రెస్ నాయకులు బి.తిరుమలేష్, బండి సుమంత్, పీఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, ఏఐఎస్‌బి రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

వంతాటిపల్లిలో ఈ-పంట నమోదు

విశాలాంధ్ర-సిద్దవటం : మండలంలోని ప్రతి గ్రామంలోని ప్రతి రైతు సాగు చేసిన పంట వివ రాలను తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రం నందు, మొబైల్, ఆధారు, పట్టా పాసుబుక్కులలో వెళ్లి సదరు పంట వివరాలను నమోదు చేయించుకోవాలని బద్వేలు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎం. నాగరాజ తెలిపారు.మండలంలోని వంతాటిపల్లి రైతు భరోసా కేంద్రం తనిఖీ చేసి రైతు భరోసా కేంద్రం నిర్మాణ పనులను పర్యవేక్షించారు. అనంతరం ఎస్. నారాయణ రెడ్డి, బూసి నాగముని రెడ్డిల వరి పంట పొలాలను పరిశీలించి ఎర్ర తెగులును గుర్తించామన్నారు. రైతులను వెంటనే నత్రజని ఎరువులను ఆపి వేయ్యాలని వెంటనే పొటాష్ (100 పి) ఎరువులను" 25 81 ఎకరాకు చల్లుకోవాలని సూచించామన్నారు. తరువాత రైతులను సమీకృత రైతు సమాచార కేంద్రం 155251కు కాల్ చేయించాలని వారిలో ఒకరితో కాల్ చేయించామన్నారు. రైతులతో వరిపంట పొలం ఫోటోలను వాట్సాప్ నందు పంపించామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ఎం ప్రేమ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ఆహార విజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాలలో శనివారం ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం లభించింది. 77వ స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గుంటూరులో జరిగిన కార్యక్రమంలో ఆచార్య వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు వివిధ విభాగాలల్లో ప్రతిభచూపిన వారికి ఉత్తమ అవార్డులు అందజేశారు. ఈ నేపథ్యంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్ఎస్ బేగ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

వైసీపీ కార్యకర్తలకు నివాళులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధి లోని ముడమాల పంచాయతీలోని కేశవాపురం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు, వాటర్‌షెడ్ కమిటీ సభ్యులు ముడమా ల పోలిరెడ్డి, అదే గ్రామానికి చెందిన నాగలకుంట్ల తిరుమలయ్య వార్డు సభ్యులు హఠాత్తుగా మృతి చెందడంతో మృతదేహాలని బి.మఠం జడ్పీటీసీ సభ్యులు ముత్యాల రామగోవిందారెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు మేకలరత్నకుమార్ యాదవ్, వైకాపా సీనియర్ నాయకులు శీలం రామగురివిరెడ్డి, సర్పంచ్ భర్త శీలం పెద్దిరెడ్డిలు భౌతికకాయా నికి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ కోసం సేవలు చేశారని, మన మధ్య లేకపోవడం బాధాకరంగా ఉందని, వారి కుటుంబానికి వైకాపా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

జూదరులు అరెస్ట్

విశాలాంధ్ర- వల్లూరు : స్థానిక వల్లూరు మండల పరిధిలోని పైడి కాలువ ముళ్లపొదల్లో జూదం ఆడుతున్నారని శనివారం సమాచారం రావడంతో వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న తన సిబ్బందితో వెళ్లి తనిఖీ చేపటగా ముళ్ళ పొదల్లో జూదం ఆడుతున్న ఏడుగురు జూదారులను పట్టుకొని వారి దగ్గర నుండి రూ.6600 డబ్బులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జూదరులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తాం మనీ ఎస్ ఐ తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - చెన్నూరు : ఖరీఫ్ 2023లో వేసిన పం టలకు పంట నమోదు ప్రతి రైతు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి తెలిపారు. శనివారం విలేక రులతో మాట్లాడుతూ పట్టణ నమోదును మండలంలో ప్రారంభించడం జరిగిందని ఇప్పటివరకు 1200 ఎకరాలలో వరి మరియు ఇతర పంటలు రైతులు సాగు చేశారు. కావున పంట వేసిన రైతులు తప్పనిసరిగా మీ రెవిన్యూపొలం ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని సంప్రదించి ఈ పంట నమోదు చేసుకో వాలి పంట నష్ట పరిహారం పంటల బీమా పరిహారం అలాగే సున్నా వడ్డీ రాయిత మొదల గునవి పొందడానికి ఈ పంట నమోదు తప్పనిసరి. చెన్నూరు గుర్రంపాడు రామనపల్లె కనపర్తి బయనపల్లె, శివాలపల్లి మొదలగు రైతు భరోసా కేంద్రాల్లో పంట నమోదు ప్రారంభం అయినది. కావున ప్రతి రైతు తప్పనిసరిగా ఆయా రైతు భరోసా కేంద్రాలలో పంట నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.

లౌకిక ప్రజాస్వామ్యం కోసం పాటుపడాలి

విశాలాంధ్ర-వేంపల్లె: లౌకిక ప్రజాస్వామ్యాన్ని కోసం అందరూ పాటు పడాలని ఆయాన్ బజాజ్ షోరూం అథరైజ్డ్ సర్వీసింగ్ సెంటర్ ఎండి డాక్టర్ ఇబ్రహీం పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆయాన్ బజాజ్ షోరూంలో ఆప్‌కి ఆవాజ్ ఆధ్వర్యంలో ముద్రించిన ఇస్లామిక్ నూతన సంవత్సర ప్రత్యేక సంచికను బజాజ్ షోరూం అథరైజ్డ్ సర్వీసింగ్ సెంటర్ ఎండి డాక్టర్ ఇబ్రహీం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని మైనార్టీ ప్రజలు ఎదుర్కొంటున్న విద్య, ఉపాధి, మైనార్టీ మహిళలు నిరక్షరాస్యత వెనుకబాటు తనం, ఆర్థిక సమస్యలపై ప్రత్యేక సంచిక ద్వారా అవగాహన కల్పించడం సంతోషకరమన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి, 7 దశాబ్దాలు గడిచి పోయిన ముస్లింల పరిస్థితి రోజు రోజుకు దిగజారి పోతున్నదని చెప్పారు. దేశంలో భావవ్యక్తీకరణంపై స్వేచ్ఛ లేకుండా పోయిందని అవేదన వ్యక్తం చేశారు. ముస్లిం ప్రజల్లో అవగాహన పెంచేందుకు మరిన్ని పుస్తకాల రూపంలో ప్రత్యేక సంచికలు రావాలని కోరారు. భారత పౌర సమాజం లో ముస్లిం మైనార్టీల ప్రాముఖ్యత చాల ఉందని తెలిపారు, దేశాభివృద్ధికి కూడ కుల మతాలు అతీతంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మగ్బూల్ బాష, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా, ముస్లిం మైనార్టీలు మౌల్లా, ఖాదర్ బాషా, మటన్ బాబా, డాక్టర్ కరీముల్లా, షఫీ, గఫార్ పాల్గొన్నారు.

నా మట్టి - నాదేశం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో శనివారం నా మట్టి - నాదేశం కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. స్థానిక పూలంగళ్ల వద్ద ఈ ర్యాలీని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ ప్రారంభించారు. అటు నుంచి పట్టణ పురవీధుల గుండా పాత ఆర్టీసీ బస్టాండు వరకు సాగింది. నా మట్టి- నాదేశం కార్యక్రమం ఆవశ్యకత ను వరప్రసాద్ వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి, ఎంఈఓ వీరారెడ్డి, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సీనియర్ ఫోటోగ్రాఫర్ సాగర్‌కు సత్కారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ సాగర ఫోటో స్టూడియో అధినేత ఎస్ఎండి. ఖాసీంసాగర్‌ను ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం శుభ సందర్భముగా జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ జి.లక్ష్మీరెడ్డి వారి కార్యాలయం నందు ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సాగర్ ఖాసిం జిల్లా సమాచార శాఖ ఫోటోగ్రాఫర్‌గా సేవలందించా రని అలాగే మున్సిపల్ శాఖకు ఫోటోగ్రాఫర్‌గా సేవలందించిన ఖాసిం ఎంతో మంది కలెక్టర్ల. మున్సిపల్ కమిషనర్ల మన్నలను పొందిన ఎంతో అభినందనీ యుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిత్రులు స్నేహితులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోలింగ్

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం మండలంలోని మాధవరం -1లో, ఉప్పరపల్లిలో ఓటింగ్ సరళిని ప్రశాంతంగా నిర్వహించినట్లు కడప డీఎస్పీ షరీఫ్ తెలిపారు. ఉప్పరపల్లిలో 10వ వార్డుకు జరిగిన వార్డు సభ్యుల ఉప ఎన్నికను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకున్నా రన్నారు. ఎలాంటి అవాంచ నీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. మాధవరం-1 పోలింగ్ కేంద్రానికి ఓటు వేసేందుకు వచ్చిన వికలాంగుడిని పోలీసులు మానవత్వం చూపి పోలింగ్ బూతు వద్దకు తీసుకెళ్లి ఓటు వేయించారన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు, సిద్దవటం, ఒంటిమిట్ట, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు లక్ష్మీనారాయణ, మధుసూదన్ రావు, అన్సర్ బాషా, ఏఎస్ఐ లు పాల్గొన్నారు.

మంచి ఆలోచనలతో ముందుకెళ్లాలి: ఓఎస్డీ

విశాలాంధ్ర-పులివెందుల: విద్యార్థులు ఓ మంచి ఆలోచనలతో ముందుకెళ్లాలని ఓఎస్డీ అనిల్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.పట్టణం లోని బాలికల జూనియర్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్‌డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతస్థాయి చదువులకు వెళ్లాలంటే ఇంటర్ విద్య కీలకమన్నారు. ఇంటర్ నుంచి విద్యా ర్థుల భవిష్యత్ ఆధారపడి ఉందన్నారు. ఉన్నత చదువులు అవలీల గా పూర్తిచేయడానికి ఇంటర్ విద్య ఎంతో దోహదపడుతుం దన్నారు. చదువులు మానేయాలనే ఆలోచన తెచ్చుకోవద్దన్నారు. అలాగే బాల్య వివాహాలు కూడా చట్టరీత్యా నేరమన్నారు. బాల్య వివాహాలపై ఎదురయ్యే కష్టాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాలనలో విద్యారంగానికి పెద్దపీట వేశారన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. విద్య అవశ్యకత గురించి ప్రిన్సిపల్ వెంటక సుబ్బయ్య విశదీకరించారు. కార్యక్రమంలో వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టరు వరప్రసాద్, కౌన్సిలర్లు పార్నపల్లె కిశోర్, సిద్దయ్య పాల్గొన్నారు.

అన్నదానంలో భక్తులకు మొండిచేయి

విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో శనివారం భక్తులు నిత్య అన్నదాన కార్యక్రమంలో భక్తులకు మొండిచేయి చూపారు. దీంతో భక్తులు సిబ్బందితో వాగ్వావాదినికి దిగారు. శ్రావణ శనివారం కావడంతో భక్తులు అంజన్న దర్శనం కోసం వచ్చారు. వీరందరూ నిత్య అన్నదాన పథకం బోర్డు చూసి భోజనం చేయడం కోసం అక్కడికి వెళ్లారు. అయితే భోజనం కోసం వచ్చిన భక్తులను సిబ్బంది అనుమతించలేదు. పైగా ఈ రోజు సిబ్బందికి మాత్రమే వడ్డిస్తారని సిబ్బంది చెప్పడంతో భక్తులు ఆగ్రహానికి గురయ్యారు. శనివారం పూట ఎందుకు భోజనం పెట్టరంటూ సిబ్బందిని నిలదీశారు. అక్కడ సరైన భోజనశాలలు కూడా లేకపోవడంతో కొంత మంది భక్తులు పస్తులతో వెనుదిరిగినట్లు భక్తులు వెల్లడించారు.

ఈవో ముకుందరెడ్డి వివరణ: ఈ విషయమై ఈవో ముకుందరెడ్డిని విశాలాంధ్ర వివరణ కోరింది. ఆయన మాట్లాడుతూ శ్రావణమాసోత్సవాలల్లో వేలాది మంది భక్తులు వస్తారుకనుక శాశ్వత అన్నదాన కార్యక్రమం ఉండదన్నారు. కాగా ఉత్సవాల కోసం వచ్చిన అధికారులు, సిబ్బంది, వాలంటీర్లకు మాత్రమే భోజనం ఏర్పాటు చేస్తామన్నారు. భక్తులు ఈ విషయం తెలియక సిబ్బందితో వాగ్వాదానికి దిగారని వివరణ ఇచ్చారు.

న్యాయమే గెలిచింది: టీడీపీ

విశాలాంధ్ర-పులివెందుల: తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కడప పార్లమెంట్ అభ్యర్థి రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డిపై బనాయించిన అక్రమ కేసులో న్యాయం గెలిచిందని రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి అజ్జగుట్టు రవి తేజా రెడ్డి, కడప పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల అంగళ్లులో అల్లర్ల కేసులో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుతో పాటు 307కేసులో ఇరికించిన శ్రీనివాసరెడికి సంబంధించిన కేసు పైన హైకోర్టులో స్క్వాష్ పిటిషన్ పైన వాదనలు పూర్తి కాగా లేని సంబంధంలేని వ్యక్తిపై కేసు ఎలా పెట్టారని అడిషనల్ అడ్వకేట్ జనరల్‌ని ప్రశ్నించిన హైకోర్ట్ బెంచ్..శ్రీనివాస రెడ్డిపై తదుపరి ఆదేశాలు వరుకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు ఇవ్వడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. వైసీపీ అరాచకాలకు ఇది మరో చెంపదెబ్బ అని వారు పేర్కొన్నారు.వైసిపి నాయకులు ఇలాంటి ఎన్ని అక్రమ కేసులు పెట్టుకున్న భయపడేది లేదని ఎప్పటికైనా చివరకు న్యాయం గెలుస్తుందని తెలిపారు.

సెమిస్టర్ ఫలితాలలో సత్తా చాటిన వేదవ్యాస విద్యార్థులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: యోగివేమన యూనివర్సిటి సెమిస్టర్ డిగ్రీ పరీక్షా ఫలితాలలో శ్రీవేదవ్యాస డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థినులు యూనివర్సిటీ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని కరస్పాండెంట్ ఎల్.నాగేశ్వర రెడ్డి తెలిపారు. తమ కళాశాలలలో సెకండ్ సెమిస్టర్ ఎంపీసీఎస్ విభాగంలో యస్.ముస్కాన్-9.39, యు.నాగేశ్వరి-9.21, యంఎస్‌సీఎస్ విభాగంలో జి.వెంకటజ్యోతి స్వరూప్-9.41, కే.అనూష-8.91, బి.కాం విభాగంలో సి.పద్మజ-8.71, బి.విజయ-8.66, నాలుగల సెమిస్టర్ యంపీసీఎస్ విభాగంలో వి.గాయత్రీ-9.5, కే.మునిదేవి-9.32, యంఎస్‌సీఎస్ విభాగంలొ బి.శ్రీ దీక్షిత-9.6, బి.గురుచైతన్య-8.82, బీకాం విభాగంలో ఎ.హర్షిత-8.48, కె.నాగలక్ష్మి-8.42, ఐదవ సెమిస్టర్ యంపీసీఎస్ విభాగంలో యల్.ప్రశాంతి-9.58, జి.నాగలక్ష్మి-9.49, యంఎస్‌సీఎస్ విభాగంలో వి.నందిని-8.85, ఇ.కరుణకుమార్-8.7, బీకాం విభాగంల సి.కిరణ్-8.81, యల్.స్రవంతి-8.8 సాధించారని అన్నారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ జి.సుదర్శనరెడ్డి, యన్‌యస్‌యస్ కో-ఆర్డినేటర్ రామలక్ష్మిరెడ్డి, నాగరాజుఅభినందించారు.

ఎల్పీజీ గ్యాస్ ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-కడప : చింతకొమ్మ దీన్నే గ్రామం నందు శనివారం సాయంత్రం గ్రామము నందుగల మహిళలకు ప్రసాద్ గ్యాస్ ఏజెన్సీ వారి ఆధ్వర్యంలో కడప అగ్నిమాపక సిబ్బంది ఎల్పిజి గ్యాస్ ప్రమాదాలు మరియు జాగ్రత్తలు మీద అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమం జిల్లా సహాయ అగ్నిమా పక అధికారి బసిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసాద్ గ్యాస్ ఏజెన్సీ కడప ప్రొపరేటర్ కవిత, వారి సిబ్బంది అదేవిధంగా కడప అగ్నిమాపక సిబ్బంది, సంజీవరాజు, కలందర్, జిలాని పాల్గొన్నారు.

CHANGE OF NAME

SODANAPALLI VENKATESWARA REDDY S/O SUBBA REDDY D.No.39/655-5-18, SLV Heavens, Beside Subbi Reddy College, Pakkirpalli Road, Kadapa. do hear by change my name to SODHINAPALLI VENKATESWARA REDDY (NEW NAME) Hence forth then now I may be called is Sodhinappali Venkateswara Reddy

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

రాయచోటి మండలంలో వార్డు ఎన్నికలు ప్రశాంతం

- వైసిపి, టిడిపి లు బలపరిచిన చెరో ఒక అభ్యర్థి గెలుపు

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో ఖాళీగా ఉన్న రెండు వార్డులకు శనివారం ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల అధికారులు ఎన్నికలు సజావుగా నిర్వహించారు. అందులో శిబ్యాల పంచాయతీలోని 12వ వార్డుకు ఎన్నికల అధికారి వెంకటేశ్వర్లు, గొర్లమది వీడు పంచాయతీలోని మూడవ వార్డుకు ఎన్నికల అధికారి కాళిదాసు చక్రవర్తి ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. పోలీసు బందోబస్తు నడుమ ఉదయం ఏ డు గంటలకు ప్రారం భమైన ఎన్నికలు మధ్యాహ్నం 1 గంట వరకు జరిగాయి. అలాగే రెండు గంటలకు ఓట్ల లెక్కింపు కార్యక్రమం చేపట్టారు శిబ్యాల పంచాయతీ 12వ వార్డులో మొత్తం 309 ఓట్లు ఉండగా అందులో 250 ఓట్లు పోలయ్యాయి. వైసిపి బలపరిచిన అభ్యర్థి పురం హరినాధకు 118 ఓట్లు రాగా టిడిపి బలపరిచిన అభ్యర్థి ఆసాది ఆదయ్య కు 129 ఓట్లు వచ్చాయి. అందులో రెండు చెల్లని ఓట్లు, మూడు నోట ఓట్లు పడ్డాయి. దీంతో 11 ఓట్ల మెజారిటీతో ఆసాది ఆదయ్య గెలు పొందినట్లు ఎన్నికల అధికారి ధృవీక రించారు. అలాగే గొల్లమదివీడు పంచాయతీ మూడవ వార్డులో మొత్తం 242 ఓట్లు ఉండగా అందులో 200 ఓట్లు పోలయ్యాయి. వైసిపి బలపరిచిన బాలన్న గారి లక్ష్మీదేవికి 118 ఓట్లు రాగా, టిడిపి బలపరిచిన షేక్ గులాబ్ జాన్ కు 82 ఓట్లు వచ్చాయి. దీంతో 36 ఓట్ల మెజారిటీతో బాలన్న గారి లక్ష్మీదేవి గెలుపొందినట్లు ఎన్నికల అధికారి నిర్వహించారు. ఈ మేరకు రాయచోటి ఎంపీడీవో మల్ రెడ్డి సంబంధిత వివరాలను తెలియజేశారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర -రామాపురం : రామాపురం మండలంలోని వెంకటేశ్వర హైస్కూల్లో ఆదివారం హెూలిస్టిక్ హాస్పిటల్ నుండి బృందం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ వైద్య శిబిరానిసద్వినియోగం చేసుకోవాలని పిఎస్టియు రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ సయ్యద్ ముజోహార లక్ అన్నారు. ఈ వైద్య శిబిరానికి గుండె వైద్యం నిపుణులు నవీద్ అహ్మద్ వస్తున్నారు. ఈ వైద్య శిబిరంలో బీపీ షుగర్ గుండె జబ్బులకు ఆయన చెకప్ చేస్తానన్నారు. ఇందుకు సంబంధించిన మందులు ఫ్రీగా ఇస్తారని ఆయన తెలిపారు. రామాపురం మండల అన్ని గ్రామాల ప్రజలు చదివేనం చేసుకోవాలని ఆయన కోరారు.

బ్రాహ్మణవీధి ఆలయాల్లో అన్నదానం

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రం పెద్దూరు బ్రాహ్మణవీధి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో దక్షిణ ముఖంగా వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.దాతల సహకారంతో దాదాపు 300 మంది భక్తులకు అన్నప్రసాధాలను అందజేశామన్నారు.అతి పవిత్రమైన శ్రావణ మాసం మొదటి శనివారం కావడంతో శ్రీ ఆంజనేయ స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఈసందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని రాబోవు నాలుగు శనివారాలు విధిగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు.ఇంత పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్ర మాలకు సహకరిస్తున్న దాతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు హరికృష్ణ,రెడ్డి రిషికేశ్,వీరారెడ్డి, రమేష్, మణికుమార్, పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

విశాలాంధ్ర -రాయసముద్రం: ప్రజా సంక్షేమమే ధ్యేయమని మదనపల్లి యం ఎల్ ఏ నవాజ్ భాషా తెలిపారు శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ డాక్టర్ బి.ఎం కుసుమకుమారి మండల సర్వసభ్య సమా వేశం జరిగింది. ఈ సందర్భం గా యం ఎల్ ఏ నవాజ్ భాషా మాట్లడుతూ అధికారులు ప్రజలకు ఎప్పుడూ అందు బాటు లో ఉండాలని ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని సూచించారు. కార్యకమం లో జడ్ పిటిసి రామచంద్రా రెడ్డి వైస్ ఎంపి పి గంగాధర్ నాయుడు ఎంపిడి ఓ నారాయణ స్వామివైకాపా కన్వీనర్ భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం వివి ఖండ్రిక గ్రామపంచాయతీ పరిధిలోని కాపుపల్లి నుండి వినాయక కాలనీ వరకు 2.4 కిలోమీటర్లు ఇవపి నిధులు కోటి 70 లక్షల రూపాయలతో చేపట్టే సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, సర్పంచ్ శ్రీరాం వినోద్ కుమార్, జేఈఈ మదన్ మోహన్, వైసిపి పట్టణ కన్వీనర్ సిహెచ్ రమేష్‌బాబు, యువ నాయకులు కంచర్ల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి పూలవర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు.

మాజీ ఎంపీటీసీ సుబ్బారెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని నీలకంఠ రావు పేట మాజీ ఎంపీటీసీ సుబ్బారెడ్డిని, సాఫ్ట్వేర్ ఉద్యోగి వెంకటరామయ్య, కర్ణపు సుధాకర్ రెడ్డి లను శనివారం మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి పరామర్శించారు. మండల కేంద్రంలోని సత్యనారాయణ కుమారుడు సాఫ్ట్ వేర్ ఉద్యోగి వెంకటరామయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా ఆయన ను పరామర్శించి నీలకంఠరావుపేట ఎంపీటీసీ గడికోట సుబ్బారెడ్డి, నల్లగుట్ట పల్లి గ్రామం కర్ణపు వాండ్లపల్లి కు చెందిన కర్ణపు సుధాకర్ రెడ్డి లు గుండెకు సంబంధించి సర్జరీలు చేపించుకొని చికిత్స అనంతరం వారి ఇండ్ల వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా శనివారం ఆయన వెళ్లి పరామర్శించి త్వరగా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈయన వెంట గడికోట ఆంజనేయులు రెడ్డి, రాచపల్లి అంజనా రెడ్డి, రామానుజల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీఈఓ కార్యాలయం వద్ద ఫ్యాప్టో నాయకుల నిరసన

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా ఫ్యాప్టో సంఘ నాయకులు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ముందర ఉపాధ్యాయ సమస్యలపై నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య ముగా 117 జీవో రద్దు పైచేయాలని, ప్రాథమిక పాఠశాలలో మూసివేతకు గొడ్డలి పెట్టి లాంటి 117 వ జీవోను రద్దు చేయాలని డిమాండఎ చేశారు. ఈ జీవో వలన మూడో తరగతి నుంచి పదవ తరగతి వరకు పాఠశాలలను మేర్జి చేయడం వల్ల మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి ఎలిమెంటరీ స్కూల్ లన్ని కూడా మూతపడ్డాయి. ప్రాథమిక పాఠశాలలో ఐదు తరగతులు ఉంటే ఒక్కొక్క తరగతికి ఒక ఉపాధ్యాయుని ఇస్తామని చెప్పి మెర్జి చేయడం వల్ల ఉపాధ్యాయులను ఇచ్చామని చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పలు డిమాండ్ల సాధనకై ఈ నెల 23వ తేదీన విజయవాడలో జరుగు సెక్రటేరియట్ ముట్టడిని చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ రాయచోటి రవిశంకర్, జాయింట్ సెక్రెటరీ అబ్బవరం హరిబాబు ఏపీటీఎఫ్ ఆదినారాయణ రెడ్డి, శివారెడ్డి ,మురళి కుమార్, రవీంద్రనాథ్ రెడ్డి ,రామకృష్ణ, అజిదుర్ రహ్మాన్ ,మురళి కుమార్ శంకర్ రెడ్డి ,జయన్న పాల్గొన్నారు.

కువైట్‌లో తూముకుంట వాసి మృతి

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని తూముకుంట గ్రామం కొత్తపల్లెకు చెందిన చిన్న బయ్యారెడ్డి(45) శనివారం కువైట్ లో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.కుటుంబ సభ్యుల కథనం మేరకు గత ఇరభై సంవత్సరాలుగా బ్రతుకుదెరువు కోసం కువైట్ లో వలస కూలీగా జీవనం సాగిస్తున్నాడు. అయితే శనివారం ఒక్కసారిగా గుండెపోటు రావడంతో చిన్న బయ్యారెడ్డి అక్కడికక్కడే కుప్పకూలిపోయి మృత్యువాత పడినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డితో సంప్రదింపులు జరుపుతున్నామని వారి సహకారంతో రెండు మూడు రోజుల్లో మృతదేహాన్ని ఇండియాకు తెప్పించే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘటనతో కుటుంబ సభ్యుల్లో విషాధచాయలు అలుముకున్నాయి.

రెండోపెళ్లి చేసుకున్నాడని భర్త ఇంటి ముందు భార్య నిరసన

విశాలాంధ్ర-మదనపల్లి : అన్నమయ్య జిల్లా మదనపల్లిలో భర్త మోసం చేసి రెండో పెళ్లి చేసుకున్నాడని కురవంకలోని భర్త ఇంటి ముందు బాదితురాలు శనివారం నిరసన దీక్షకు పూను కుంది. ఘటనపై వివరాలు ఇలా ఉన్నాయి... పట్టణంలోని ఎగువ కురవంకకు చెందిన దేరంగుల రమేష్ తో 2011లో స్థానిక బాబు కాలనీకి చెందిన శివజ్యోతికి పెద్దలు వివాహం చేశారు. రెండేళ్ల పాటు వీరి కాపురం కొంత కాలం సజావుగా సాగింది. ఇంతలో వీరి కాపురంలో భర్త వివాహేతర సంభంధం చిచ్చు రేపింది. అప్పటి నుంచి భార్యను అదనపు కట్నం తీసుకురాలేదని తరచూ వేధింపులకు గురిచేసేవాడని బాదిరాలు వాపోయింది. తాను కట్నం తీసుకు రాలేదని తరిమేయడంతో పుట్టినింటికి వెళ్లి ఉంటున్న సమయంలో గుట్టుగా చరిత అనే మైనర్ అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడని ఆరోపించింది. కోర్టులో కేసు వేయడమే కాకుండా చంపడానికి ప్రయత్నంచేస్తూ భయ బ్రాంతులకు గురిచేస్తుండడంతో న్యాయం కోసం దీక్షచేస్తున్నట్లు పేర్కొంది. సమాచారం అందుకున్న రూరల్ ఎస్సై వెంకటేష్ బాధితురాలు స్టేషన్కు పిలిపించి విచారణ చేపట్టి ఫిర్యాది ఇస్తే ఆమె భర్త పై చర్యలు తీసుకుని న్యాయం చేస్తానని చెప్పారు.

ఎమ్మెల్యేకు ఘన సత్కారం

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డిని మాదాసి కురువ మదారి కురువకులస్థులు,ఆ సంఘ నాయకులు కలసి సత్కరించారు. శనివారం పీలేరు పట్టణంలోని పద్మావతి నగర్ లో గడపగడపకు మన ప్రభుత్వంకార్యక్రమం లో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. మాదాసి కురువ మదారి కురువ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెల్లి జయన్న,మదారి కురువ మరియు కోల్లే రవీంద్ర, మదారి కురువ పీలేరు మండల కమిటీ సభ్యులు జగన్మోహన్ రెడ్డి మా మదాసి కురువ మదారి కురువలకు ఆర్డీవో పరిధిలో ఉన్న కుల పత్రాలను 53 జీవో నెంబర్ ఇచ్చితమ జాతికి ఎంతో మేలు చేశారని,తమ కులస్తులకు ఇప్పుడు కుల పత్రాలు వస్తున్నాయని తెలిపారు.అర్హత ఉన్న వాళ్ళందరూ ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలకు అప్లై చేసుకోవాలనికోరారు. అందుకు కృతజ్ఞతగా జగన్మోహన్ రెడ్డి , బలపరిచిన చింతల రామచంద్రా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో వెంకటేశ్వర స్వామి చిత్రపటంతో ఘనంగా సత్కరించడం జరిగినదని తెలిపారు.జగన్మోహన్ రెడ్డి మా మాదాసి కురువ,మదారి కురువ కులస్తులందరూ జీవితకాలంలో రుణపడి ఉంటామని అన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పీలేరు: రేపు నెల 9న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి యం.శ్రీనివాసులు నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు పీలేరు కోర్టు ఆవరణంలో సెప్టెంబర్ 9న జరిగే జాతీయ లోక్ అదాలత్ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని న్యాయవాదులు,పోలీస్ అధికారులు, ఇన్సూరెన్స్ బ్యాంక్ అధికారులు ప్రతి ఒక్కరూ సహకరించాలని తమ వంతు సహాయం అందించాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎస్ఎండి అన్సారి మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

మా ఇంటిని జేసీబీతో పడగొట్టేశారు న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: మండలంలోని బండమీదకమ్మపల్లి గ్రామం సి.టి.యం.రోడ్డు శివాజీ నగర్ కు చెందిన సుబ్రమణ్యాచారి సుప్రజ దంపతులు తెలిపిన వివరాల మేరకు కందుకూరి వెంకటరమణ ఆచారి పేరున ప్రభుత్వము పట్టా మంజూరు చేసిందని అన్నారు. బండమీదకమ్మపల్లి గ్రామం సర్వేనెం.371/2 రులో ప్లాటు నెం.65రు ఎ.0-21/2 సెంట్లు గల ఖాళీ జాగా ఇల్లు వారు మంజూరు చేసారని అన్నారు. సదరు ఇల్లు తన తండ్రి మరణానంతరము వారసత్వ రీత్యా వారికి సంక్రమించిన పట్టా నెం.బి2/5705/83రుగా నమోదు కాబడినది. సదరు ఇల్లును కర్ణాటక రాష్ట్రం మైసూర్ స్థిర నివాసం వుండు జయమ్మ అను ఆమె మా ఇల్లుకి నకిలీ పట్టా సృష్టించి మా ఇంటిని నిమ్మనపల్లి స్థిర నివాసి అయిన యస్.రహీం సాబ్ కుమారుడు యస్.యాసీన్ బాషాకు రూ.15,00,000/-లు అక్షరాలా పదహైదు లక్షల రూపాయలకు విక్రయించి కర్ణాటక రాష్ట్రం మైసూర్ సిటీకి పారిపోయినది. 01.05.2023వ తేదీన పట్ట పగలు యస్.యాసీన్ బాషా, ఇతని భార్య ం కలిసి మా ఇంటి తాళాలు పట్ట పగలు పగలు గొడుతుంటగా నేను విడియోను తీస్తు వుండగా అక్రమంగా దౌర్జన్యంగా నా ఇంటికి తాళం చేసుకొని ఆక్రమించినారు. మేము అత్యవసరంగా ఆర్.డి.ఓ. ఆఫీసర్ ని కలసి మా సమస్యను విన్నవించుకోగా వారు మా పట్టాను పరిశీలించి మాదే అని తేల్చి చెప్పారన్నారు. అప్పుడు వెళ్లిపోయి యాసీన్ బాషా తిరిగి తమ ఇంటిని పడగొట్టడానికి వచ్చారన్నారు. దీనిపై వీఆర్వో విశ్వనాథ్ కు ఫిర్యాదు చెయ్యగా కబ్జాదారులకు వత్తాసు పలుకుతూ తన భార్యను దుర్భాషలాడారని అన్నారు. ఆరోగ్యం సరిగా లేని చంటి పిల్లలతో తాము రోడ్డున పడుతున్నామని తమకు న్యాయం చెయ్యాలని కోరారు.

ఒంటిల్లులో ప్రపంచ దోమల దినోత్సవం

విశాలాంధ్ర-పీలేరు: దోమ జీర్ణశయంతర ప్రేగులలో, మలేరియా పారసైట్ జీవిత చక్రం గుట్టువిప్పిన పరిశోధకుడు సర్ రోనాల్డ్ రాస్ అని, ఫలితంగా నేడు ప్రపంచ దోమల దినోత్సవంగా జరుపు కుంటామని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ అన్నారు.శనివారం పి.హెచ్.సి తలుపుల పరిధిలోని ఒంటిల్లు గ్రామంలో ఒకరోజు ముందుగా ప్రపంచ దోమల దినోత్సవాన్ని పాఠశాల విద్యార్థులతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మలేరియా దోమల ద్వారా ఒకరినుండి ఒకరికి వ్యాపిస్తుందని,కావున,దోమల ద్వారా వ్యాపించు వ్యాధులు నివారణ చర్యల్లో భాగంగా,లార్వా నిర్మూలన,దోమ కాటునుండి రక్షణ,వ్యాధుల నిర్ధారణ మరియు సరైన చికిత్స, మొదలగు చర్యలవల్ల, దోమకాటు వ్యాదుల నియంత్రణ సాధ్యమని, డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.దోమలు ప్రజారోగ్య వ్యవస్థకు ప్రధాన. శత్రువులనే విషయం అందరమూ తెలుసుకొని,దోమ నియంత్రణ మనందరం బాధ్యత వహిద్దామని డాక్టర్ చంరాశేఖర్ విద్యార్థులకు తెలిపారు.విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి,పల్లె వీదులగుండా అవగాహ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి విద్యాసాగర్,హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య,పర్యవేక్షకులు కృష్ణయ్య, నాగముత్యం, వెంకటరత్నం,ధరణి, పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో అటల్ టింకర్ ల్యాబ్ ఏర్పాటు

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని ఆదర్శ పాఠశాల నందు బట్టలు టింకర్ ఫస్ట్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నంద శ్యామల తెలిపారు. అటల్ టింకర్ ఫస్ట్ శాస్త్ర సాంకేతిక నిసితాకాశంలో భారతదేశ కీర్తిని ఇనుమడింప చేయాలని సత్సంకల్పనతో భాగంగా ఆదర్శ పాఠశాల యందు ఆటల్ టింకరింగ్ లాబ్ ఏర్పాటు చేయడమైనదని విద్యార్థుల మనోబుద్ధి వికాసాలతో సాంకేతిక పరిజ్ఞానం తో పాటు శాస్త్ర వికసింద చేయడంలో ఇది ఎంతగానో దోహదపడుతుందని ఆమె అన్నారు. విద్యార్థులు నిత్య పాఠ్య ప్రణాళికలో భాగంగా తమకు హృదయంలో అంకురించిన ఆలోచనను ఆమె వివరించారు. ల్యాబ్ ఇన్చార్జి ఓబుల్ రెడ్డి పర్యవేక్షణలో కార్యరూపం దాల్చుతూ ఎన్నో ప్రాజెక్టుల రూపకల్పనకు బాగా కృషి చేస్తుండడం ఆదర్శ పాఠశాల విద్యార్థుల అదృష్టహన్నారు . ఈనెల 17 18 19 తేదీలలో మూడు రోజులు పాటు అటల్ టింకర్ టెస్ట్ నిర్వహించి విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు అసోసియేట్ ప్రొఫెసర్ లు డాక్టర్ లంసాల నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ లు న్యాయ నిర్ణీతల గా హాజరై విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను పరిశీలించి అభినందించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

రఘునాథ రెడ్డికి ఎమ్మెల్యే మేడా నివాళి

విశాలాంధ్ర -సుండుపల్లి : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రానికి సమీపం లోని రెడ్డన్నగారి పల్లెకు చెందిన కమలాపురం రఘునాథ్ రెడ్డి పార్థీవదేహానికి రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లి మండల వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

సౌత్ ఇండియా ఫుట్ బాల్ టోర్నమెంట్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: ఈనెల 21 నుండీ శానిటోరియం నందు డాక్టర్ కేటీ జెసుడియస్ మరియూ అలెక్జాండర్ జీపీ అలె గ్జాండర్ మెమోరియల్ సౌత్ ఇండియా ఫుట్ బాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈమేరకు వారు మదనపల్లె ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సౌత్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంట్ కు ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా కర్ణాటక కేరళ తమిళనాడు తెలంగాణ రాష్ట్రాల నుండీ మొత్తం పదహారు జట్లు పాల్గొంటాయన్నారు. ఈనెల 21 నుండీ మ్యాచ్ లు ప్రారంభం అయి 27 ఫైనల్ ఉంటుందన్నారు. అన్ని టీములకూ నాకౌట్ జరుగుతుంది. ఎనిమిది మ్యాచ్ లలో గెలిచిన జట్లకు లీగ్ మ్యాచ్ లు ఉంటాయని లీగ్ మ్యాచ్ లో గెలిచిన టీములకు సెమీస్ నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం ఫైనల్ మ్యాచ్ ఉంటుందన్నా రు. ఈ మ్యాచ్ లో విన్నర్స్ కి లక్ష రన్నర్స్ కి యాభై వేలు తృతీయ బహుమతి ఇరవై ఐదు వేలతో పాటూ వ్యక్తిగత బహుమతులు ఉంటాయన్నారు. ఈ క్రీడలకు ఆరోగ్య వరం ఫుట్ బాల్ లవర్స్ జీపీ అలెగ్జాండర్ ఫ్యామిలీ నిర్వాహకులుగా ఉంటారు. క్రీడల కు కావాల్సిన సదుపాయాలు గ్రౌండ్ సౌకర్యం జేయంసీ వారు కల్పిస్తున్నారని తెలిపారు.

మంత్రి పెద్దిరెడ్డిని కలసిన పీలేరు సర్పంచ్

విశాలాంధ్ర-పీలేరు:- రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా కలిశారు. పీలేరు పంచాయతీ అభిరుద్ధి,వార్డు సమస్యలు, ప్రగతి పథకం దిశగా పీలేరు పంచాయతీ అభివృద్ధి యొక్క పక్క ప్రణాళిక,తతితర సమస్యలను మంత్రి దృష్టికి పీలేరు సర్పంచ్ తీసుకెళ్లారు. పంచాయతీ అభిరుద్ధి యొక్క పక్క ప్రణాళికను రూపొందించి మంత్రికి అందజేశారు.మంత్రి స్పందిస్తు పీలేరు పంచాయతీ అభిరుద్ధి కొరకు పూర్తిగా తమ సహకారం అందిస్తామని సర్పంచ్ హబీబ్ కు హామీ ఇచ్చారు.

పశువైద్యానికి ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటి: పశు సంపద, పాడి పరిశ్రమ, పశు వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రమైన సంబేపల్లెలో రూ 86 లక్షలు నాబార్డ్ నిధులతో నిర్మించిన ప్రాంతీయ పశు వైద్యశాల భవనాన్ని జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మీ, జెడ్ పి టి సి గొర్ల కవిత తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు ,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి వెయ్యి మూగజీవాల వైద్య సేవలకు ఒక వెటర్నరీ అసిస్టెంట్‌ను నియమించిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. ప్రభుత్వ హయాంలో మూగజీవాలకు కష్టంవస్తే మండల, నియోజకవర్గ కేంద్రాల్లోని ఆస్పత్రులకు తరలించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఊరిలోనే వైద్యసేవలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. పాడి పరిశ్రమ అభివృద్ధి కి, రైతులకు అదనపు ఆదాయం వచ్చేలా పటిష్ట పణాళికలను ప్రభుత్వం రూపొందిం చిందన్నారు. సంబేపల్లె ప్రాంతీయ పశు వైద్య శాల లో అసిస్టెంట్ డైరెక్టర్ పర్యవేక్షణ అధికారిగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి చైర్మన్ మాధవ రెడ్డి, జిల్లా పశు వైద్యాధికారి డా గుణ శేఖర్ పిళ్ళై, డిడి డా శ్రీనివాసులు నాయుడు, తహశీల్దార్ మహేశ్వరి భాయి,ఎంపిడిఓ నరసింహులు, వెటర్నరీ ఏడి డా శ్రీధర్ రెడ్డి , వైసిపి నాయకులు ప్రభాకర్ రెడ్డి, గొర్ల రమేష్ రెడ్డి, వాసుదేవ రెడ్డి ,సర్పంచులు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద భీమా క్రింద రూ.2 లక్షలు అందజేత

విశాలాంధ్ర-గాలివీడు: ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకం క్రింద ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పచ్చిపాల రేణుకమ్మ కుటుంబ సభ్యులకు రూ.2 లక్షలు అందజేసినట్లు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ పి.రమేష్ బాబు పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని ఎగువగొట్టివీడు గ్రామం గొల్లపల్లి కాలనీకి చెందిన రేణుకమ్మ మార్చి 15 వ తేదీన గాలివీడు గేటు నందు రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది.అయితే పీఎం సురక్ష భీమా యోజన పాలసీ ఆమె ఎన్రోల్డ్ చేసుకుని వుండటంతో శనివారం బాధితురాలి భర్త పచ్చిపాల దొరస్వామి నాయుడుకు రూ.2 లక్షలను అందజేశామన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బ్యాంకులో పొదుపు ఖాతా వున్న 18 నుండి 70 సంవత్సరాల వయస్సు గల బ్యాంకు ఖాతాదారులందరూ కేవలం సంవత్సరానికి 20 రూపాయల ప్రీమియం చెల్లించి రూ.2 లక్షలు ప్రమాద భీమా సొమ్మును పొందవచ్చున్నారు. ఈకార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రూప్-1 లో ఎం.పి.డి.ఒ గా ఎంపికైన రేపన ఆనంద్

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన రేపన. ఆనంద్ మదనపల్లె మిట్స్ కాలేజీలో ఇంజనీరింగ్ పూర్తి చేసారు.జనవరిలో పరీక్ష లు నిర్వహించిన ఎ.పి.పి.ఎస్.సి, గురువారం విడు దల చేసిన ఫలితాల్లో గ్రూప్-1 లో మెరుగైన ప్రతిభ కనబరచ దంవల్ల ఎం.పి.డి.ఒ గా ఎంపికైనట్లు ప్రకటించటంతో కుటుంబసభ్యులు, బంధువులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. తండ్రి రేపన.రామచంద్ర ఆర్మీ ఉద్యోగి తల్లి రాణి గృహిణి. పేదింట మెరిసిన ఆణిముత్యానికి అభినందనలు తెలిపినవారిలో వద్దెర మేధావులఫోరం రాష్ట్ర కన్వీనర్ కె.జీవానందం,ఆర్.టి.సి ఉద్యోగి టి.రామాంజులు పలువురు ఉద్యో గులు కులసంఘ నాయకులున్నారు.

ప్రాచీన జానపద కళలను కాపాడుకుందాం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రాచీన జానపద కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మన సంస్కృతి కళా సంస్థ తిరుపతి అధ్యక్షులు రంగాని సహదేవ నాయుడు, ప్రధానోపాధ్యాయులు నరసింహ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సంబేపల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మన సంస్కృతి కళా సంస్థ తిరుపతి వారిచే విద్యార్థులకు బుర్రకథలు ,ఒగ్గు కథలు, హరికథలు ,వీధి నాటకాలు,తోలుబొమ్మలాటలు,చెక్క భజనలు ,పండరి భజనలు, గొబ్బి పాటలు,కోలాటాలు ఆలపించి వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆనాటి పల్లె ప్రజల జీవన విధానంలోని ఆచారాలు, వ్యవహారాలు, సాంప్రదాయాలు నుండి పుట్టినవే జానపదాలని తెలిపారు . జానపద గీతాల అవగాహనతో పాటు అమ్మ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు .చదువు విలువ, ఆరోగ్యం,పరిశుభ్రత, పర్యావరణం పరిరక్షణ తదితర అంశాలపై క్షుణ్ణంగా వివరించారు . ఈ కార్య క్రమంలో కళాకారులు భాస్కర్ రెడ్డి, రంగాని కృష్ణమ నాయుడు , గాలి రామచంద్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వార్డు ఉప ఎన్నికల్లో షేక్ మాబున్నిస ఘన విజయం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : లక్కిరెడ్డిపల్లె సర్పంచ్ పరిధిలోని రెండో వార్డుకు జరిగిన ఉప ఎన్నికల్లో సమీప ప్రత్యర్థి అయిన సయ్యద్ ముక్తార్ అహ్మద్ పై 49 ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి చక్రే నాయక్ తెలిపారు. శనివారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉప ఎన్నికలల్లో మొత్తం 310 కాగా, అందులో 134 ఓట్లు మహిళలు, 108 ఓట్లు పురుషులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మధ్యాహ్నం 1 గంటకు పోలింగ్ ముగిసిన తరువాత,2 గంటల నుంచి ప్రారంభమైన కౌంటింగ్ లో వైయస్సార్సీపి మద్దతు తెలిపిన అభ్యర్థి మాబున్నిసా సమీప ప్రత్యర్థి సయ్యద్ ముక్తార్ అహ్మద్ పై 49 ఓట్ల భారీ మెజార్టీతో విజయకేతనం ఎగురవేసింది. దీంతో వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెల్లి వెలిసింది. తనను గెలిపించిన రెండో వార్డ్ ఓటర్లకు, మహిళలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. తన విజయానికి కృషిచేసిన అన్నమ య్య జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు , రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డేయ్య, జెడ్పిటిసి రమాదేవి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఉప సర్పంచ్ రాజారెడ్డి లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశ పెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలే తన విజయానికి కారణమయ్యాయని , వచ్చే సాధారణ ఎన్నికల్లో రాయచోటి ఎమ్మెల్యేగా గడికోట శ్రీకాంత్ రెడ్డిని మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ఆమె తెలియజేశారు. రాయచోటి డిఎస్పి మహబూబ్ బాషా తన సిబ్బందితో గట్టి బందోబస్తును ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చొరవ చూపి వార్డు ఎన్నికను ప్రశాంతంగా జరిగేలా చూసారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు చాన్ బాషా, కాజా, గౌస్, జాకీర్, అబ్దుల్ నబీ, సాహెబ్, బాబ్జాన్, వార్డు మెంబర్లు, పలువురు ఎంపీటీసీలు , సర్పంచులు, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌పిజి వినియోగంలో మెలకువలు తప్పనిసరి

శ్రీ సాయి గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రైటర్

విశాలాంధ్ర -రాజంపేట: మహిళలు యల్. పి.జి వినియో గంలో మెలుకవలు పాటిస్తే ప్రమా దాలను పూర్తిగా నివారించ వచ్చని శ్రీ సాయి గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రైటర్ ప్రసాద్ నాయుడు సూచించారు. శనివారం పట్టణ కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద హెచ్.పీ గ్యాస్ వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన యల్.పి. జిని వాడేటప్పుడు కచ్చితంగా తీసుకోవలసిన వివిధ జాగ్రత్తలను తెలిపారు. ఎల్లప్పుడు సిలిండర్ని నిటారుగా ఉంచాలని, గ్యాస్ స్టవ్‌కు సిలిండర్‌కి కనీసం ఆరు అంగుళాలు ఎత్తున స్థిరమైన ఉపరితలంపై ఉంచాలన్నారు. వంట గదిలో గ్యాస్ సిలిండర్ కాకుండా మంట అంటుకునే ఏది ఉండరాదు అన్నారు. ఎప్పుడైనా గ్యాస్ స్టవ్ ను ఆన్ చేసే ముందు అగ్గిపుల్ల వెలిగించాలన్నారు. వంట చేసే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడ రాదన్నారు. వంట గదిలో ఉన్నప్పుడు ఎక్కువగా కాటన్ వస్త్రాలను ధరించాలన్నారు. పతి 2 సంవత్సరాలకు ఒకసారి సురక్ష హెూస్ ని మార్చి కొత్తది వాడాలన్నారు. గాలిలో ఎల్పిజి వాసన వస్తే కరెంట్ స్విచ్‌లు వెయ్యకుండా లైటర్ ఆన్ చేయాలన్నారు. గ్యాస్ లీక్ అవుతుంటే సేఫ్టీ క్యాప్ పెట్టి సిలిండర్ ను ఆరు బయట పెట్టి వెంటనే డిస్ట్రిబూటర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. వీటితోపాటు మరికొన్ని మెలకువలు పాటిస్తే ఎల్పిజి ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నాగేంద్ర, శ్రీ సాయి గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని బ్యాంకుల సేవలు ఒకే చోట

- ఏజీఎం ఆర్ అనిల్ కుమార్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అన్ని బ్యాంకు సేవలు ఒకే చోట వినియోగించుటకు ఖాతాదారుల సేవా కేంద్రం ఇన్చార్జి సుధాకర్ ఎస్బిఐ ఖాతాదారుల సేవా కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఏజీఎం ఆర్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. శనివారం కడప నగరంలోని ఏడు రోడ్ల సర్కిల్ ఎస్బిఐ ఎదురుగా ఎస్బిఐ సేవా ఖాతాదారుల సేవా కేంద్రం ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులు ఒకే చోట ఎస్బిఐ సేవా కేంద్రంలో సేవలను వినియోగించుకోవచ్చు అని అన్నారు. అనంతరం ఎస్బిఐ ఖాతాదారుల సేవా కేంద్రం ఇంచార్జి సుధాకర్ మాట్లాడుతూ నగరంలో రెండో బ్రాంచిగా ఎస్బిఐ ఖాతాదారుల సేవా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ సేవా కేంద్రంలో స్టేట్ బ్యాంక్ జీరో బ్యాలెన్స్ అకౌంట్స్ ,అన్ని బ్యాంకుల వారికి డిపాజిట్స్ విత్‌డ్రాలు, మనీ ట్రాన్స్‌ఫర్లు, ఆధార్ ద్వారా అన్ని బ్యాంకుల నుండి డబ్బులు తీసుకునెటువంటి సర్వీసులు లోన్స్, క్రెడిట్ కార్డ్స్ అన్ని బ్యాంక్ సర్వీసులను నగర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఎం రవి సుందర్, ఎఫ్ ఐ యం సురేష్, డిస్టిక్ మేనేజర్ కిషోర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బీకెల్లో ఎల్లవేళలా ఎరువులు అందుబాటులో ఉంచాలి

- బద్వేలు వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు ఎం నాగరాజు

విశాలాంధ్ర-సిద్దవటం : రైతు భరోసా కేంద్రాల్లో ఇంచార్జీలు అందరూ ఎల్లవేళలా రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని బద్వేలు వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు ఎం నాగరాజ సూచించారు. మండలంలోని మాచుపల్లి ఆర్బీకే లో శనివారం మండల స్థాయి శిక్షణ, సమీక్షా సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచుపల్లి ఆర్బీకేలో 200 బస్తాల డిఏపి రైతులకు అందుబాటులో ఉందన్నారు. డిఏపి కావాల్సిన రైతులు పొందవచ్చు నన్నారు. వ్యవసాయశాఖ సిబ్బంది ఈ - పంట నమోదును ఎటువంటి తప్పిదాలు లేకుండా నిర్వహించాలన్నారు. రైతుభరోసా కేంద్రం పరిధిలోని వివిధ పంటల పొలాలను పరిశీలించి సస్యరక్షణపై తగు సూచనలు చేయ్యాలని రైతులకు తెలుపాలని వారిని సమీకృత రైతు సమాచార కేంద్రం (155251) నంబరుకు కాల్ చేయించాలని సూచించామన్నారు. హబ్ ఏఓ మాధురి మాట్లాడుతూ డీబిటీ నందు ఎరువుల వివరాలు తీసుకొని, సిఎంఎడి , డీబిటలో ఎరువుల విక్రయ నమోదు వివరాలు తేడాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎరువుల అమ్మకపు డబ్బులను వెంటనే బ్యాంకు నందు జమ చేయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వైసి సింగరయ్య, జనార్ధన్, రైతు భరోసా కేంద్రం సహాయకులు మేకల ప్రేమ్ కుమార్, ప్రేమ్ సందీప్, సందీప్ సింహ, శిరీష, ఝాన్సీ, మౌనిక పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డికి పురస్కారంపై హర్షం

విశాలాంధ్ర-సిద్ధవటం : విద్యా రంగానికి, వేలాది మంది విద్యార్థుల బంగారు భవితకు బాట వేసిన కడపలోని సాయిబాబా విద్యా సంస్థల చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు (అప్‌స్మా), ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి మారిషస్ ప్రభుత్వం అందించే పురస్కారానికి ఎంపిక కావడం పట్ల అప్‌స్మా అడిషనల్ జిల్లా జనరల్ సెక్రటరీ పోలు వెంకట సుబ్బయ్య , మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. సిద్ధవటం లో శనివారం వారు మాట్లాడుతూ మారిషస్ ప్రభుత్వ విద్యాశాఖ సహకారంతో ఇంటలిజెన్స్ మైండ్ ట్రస్ట్ బి 2023 కు ఎక్స్ లెన్స్ ఇన్ స్కూల్ అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. ఆగస్టు 23 వ తేదీన మారిషస్ సెక్రటేరియట్లో ఆ దేశ అధ్యక్షుడు చేతుల మీదుగా పురస్కా రాన్ని ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి అందుకోనున్నారనీ చెప్పారు. భవిష్యత్ లో ఆయన మరిన్ని పురస్కా రాలు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

క్రీడలతోనే మానసిక ప్రశాంతత, ఏకాగ్రత సాధ్యం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: క్రీడలతోనే మానసిక ప్రశాంతత , ఏకాగ్రత సాధ్యపడుతుంది అని ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బయ్యా రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పరిధిలోని విఆర్ సీబీఎస్సీ పాఠశాల ఆవరణంలో ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వార్షికోత్సవాల సందర్భంగా 16 నుండి 19వ తేదీ వరకు ఏర్పాటు చేసిన క్రీడా పోటీల బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమం కు డాక్టర్ బయ్యా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించి 87 సంవత్సరాలు పూర్తి చేసుకుని 88వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన భారతదేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. స్వాతంత్రం మాజన్మ హక్కు అని బ్రిటిష్ పరాయి పాలకులను తరిమికొట్టిన చరిత్ర కలిగిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని కొనియాడారు. ఇంత ఘనమైన చరిత్ర కలిగిన సంఘం క్రీడా పోటీలను నిర్వహించడం ఎంతో సంతోషకరమని తెలియజేస్తూ , విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో కూడా నైపుణ్యం సాధించాలని అప్పుడే భవిష్యత్తులో చదువుతో పాటు ఇతర సమస్యలను ఎదుర్కొని నిలబడి గొప్ప విజయాలు సాధించగలుగుతారని వారు అన్నారు. ఈ సందర్భంగా వి.ఆర్ విద్యాసంస్థల అధినేత వెంకటరామిరెడ్డి (వి.ఆర్), అర్చన విద్యాసంస్థల అధినేత మదనమోహన్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి మాట్లాడుతూ క్రీడారంగంలో రాణించిన వారు అన్ని రంగాలలో విద్య, వైద్యం, ఉపాధి, వ్యాపార, వాణిజ్య రంగాలలో విజయాలు సాధిస్తారని విద్యార్థులు అందరూ తప్పనిసరిగా క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని వారు సూచించారు. దివ్య తేజ విద్యాసంస్థల కరస్పాండెంట్ నాగేశ్వరరావు, ఐ.కె ఒలంపియాడ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ ఇషాక్ ఖాన్, సంబేపల్లి జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డిలు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం వలన విద్యార్థులలో సమానత్వాన్ని అదేవిధంగా క్రీడలలో పాల్గొనాలని ఉత్సాహాన్ని కలిగించాయి అని భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీలను ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నిర్వహించాలని సూచించారు. సందీప్ విద్యాసంస్థల కరస్పాండెంట్ వెంకట్రామిరెడ్డి, చందన శ్రీ ,కల్పన ఒకేషనల్ జూనియర్ కళాశాలల కరస్పాండెంట్స్ రాజేశ్వరి, కల్పన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో క్రీడలలో పాల్గొనడానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదని దీనివలన విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఒత్తిడికి గురి అవుతు న్నారని అదే వ్యాయామం, క్రీడలు ఆడటం వలన విద్యార్థులకు ఏకాగ్రత, మానసిక ప్రశాంతత, కలిగి మంచి క్రమశిక్షణతో, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు , కె రామాపురం ప్రధానోపాధ్యాయులు నాగ ముని రెడ్డి , మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు కృష్ణప్ప, మహేష్, సిద్దిగాళ్ల శ్రీనివాసులు, సుంకు రవీంద్ర, విశ్వనాథ నాయక్, డాన్స్ మాస్టర్ షేక్ రేష్మ, మహిళా సమాఖ్య నాయకురాలు సుమిత్రమ్మ , ఏఐఎస్ఎఫ్ రాయచోటి ఏరియా కార్యదర్శి లోకేష్, ఏరియా ఉపాధ్యక్షుడు వెంకట కుమార్, ఏరియా నాయకులు ప్రశాంత్ ,గిరిబాబు, ఓబులేసు, వెంకటేష్, ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యా యులు , వి.ఆర్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ దోమల నివారణ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని అన్నమయ్య జిల్లా డి.ఎమ్.హెచ్.ఓ.డాక్టర్ కొండయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ రోనాల్డ్ రాస్ అను ఒక బ్రిటీష్ డాక్టర్ మలేరియా జ్వరాన్ని కలుగ చేసే ప్లాస్మోడియం పరాన్న జీవులు ఆడ ఏనాఫిలస్ దోమల లో ఉన్నాయని గుర్తించి,మలేరియా జ్వరాల వ్యాపి కి కారణం ఆడ ఏనాఫిలస్ దోమలే అని మన ఇండియా లోని తెలుగు గడ్డ అయిన సికింద్రాబాద్ నుండి ప్రపంచంకు చాటి చెప్పారు. ఆరోజే 1897 ఆగస్ట్20వ తేదీ.అందుకనే ప్రతీ సంవత్సరం ఆగస్ట్ 20ని ప్రపంచ దోమల నివారణ దినోత్సవం గా ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు మేరకు నిర్వహించుకుంటున్నాము. ఇందుకుగాను 1902 లో సర్ రోనాల్డ్ రాష్ కు నోబెల్ బహుమతి ఇచ్చారు.ప్లాస్మోడియం పరాన్నజీవి జీవిత చక్రం దోమలో జరిగే పరిస్థితి ని రాష్ సైకిల్ అంటారు. వైద్య శాస్త్రం లో సర్ రోనాల్డ్ రాష్ సేవలు చిరస్మరణీయంగా ఉండి పోతాయి. రాయచోటి పట్టణం లోని మాసాయిపేట లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శివ నర్సింగ్ కళాశాల లో విద్యార్థులు కు ప్రపంచ దోమల దినోత్సవం పై అవగాహన కల్పించారు. విద్యార్థులు చే ప్రతిజ్ఞ ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ చేయించారు. డి.ఎమ్. ఓ.వేణుగోపాల్ ఆధ్వర్యంలో విద్యా ర్థులు నినాదాలు చేస్తూ బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం డి.ఎమ్.హెచ్.ఓ.కార్యాలయంలో డి.ఎమ్. హెచ్. ఓ.డాక్టర్ కొండయ్య ప్రపంచ దోమల దినోత్సవ బ్యానర్ ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ డి.ఎమ్.హెచ్. ఓ.డాక్టర్ కొండయ్య ,జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్, డిప్యూటీ డెమో దేవశిరోమని,ఆరోగ్యవిద్యాధికారి మహమ్మద్ రఫీ,సబ్ యూనిట్ అధికారి మూజీబ్, ఎల్.టి.శివ ,డి.ఎమ్.హెచ్.ఓ కార్యాలయ సిబ్బంది మరియు ప్రధానోపాధ్యాయులు జానకి,ఆజినేయులు,నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర , ఉపాధ్యాయులు పాల్గొన్నారు

పొదుపు సంఘాలను పటిష్టం చేయాలి

- గృహ నిర్మాణ, జగనన్న పాలవెల్లువ లక్ష్యాన్ని అధిగమించాలి
- డీఆర్డీఏ, మెప్మా అధికారుల సమీక్షా సమావేశంలో కలెక్టర్ వి. విజయ్ రామరాజు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లాలో పేదరిక నిర్మూలన, మహిళా అభివృద్ధి.. పొదుపు సంఘాల పటిష్ఠతతోనే సాధ్యం అవుతుందని.. జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ స్పందన హాలులో.. డీఆర్డీఏ, మెప్మా పరిధిలో జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో జరుగుతున్న హౌసింగ్ నిర్మాణం, లైవ్ స్టాక్, స్వయం సహాయక సంఘాల పటిష్టత, వివిధ రకాల పనుల పురోగతిపై.. డీఆర్డీఏ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, వై. సురేష్ రెడ్డి, హౌసింగ్ డీఈ లతో కలిసి జిల్లా కలెక్టర్ వి. విజయరామరాజు.. క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు మాట్లాడుతూ.. ముఖ్యంగా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. "పేదలందరికీ ఇళ్ళు" గృహ నిర్మాణ పథకంలో భాగంగా.. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించినా గృహ నిర్మాణాలు బేస్ మెంట్ లెవెల్ ఎందుకు దాటడం లేదన్నారు. నవరత్నాలు "పేదలందరికీ ఇళ్ళు" కార్యక్రమం క్రింద చేయపడుతున్న గృహ నిర్మాణాలకు సంబంధించి లబ్దిదారులకు రూ.35,000 లు రుణ సాయాన్ని మండల, మున్సిపాలిటీ పరిధిలోని వెంటనే మంజూరు చేయాలని ఆదేశించారు. సి.ఐ.ఎఫ్. ద్వారా ఋణాలు మంజూరు చేయవలెనని, జగనన్న పాల వెల్లువ కార్యక్రమం క్రింద పులివెందులలోని అన్ని మండలాలతో పాటు.. పెండ్లిమర్రి, వి.యన్. పల్లె మండలాల వారికి కేటాయించిన పాల సేకరణ లక్ష్యాలను అధిగమించాలన్నారు. డీఆర్డీఏ, మెప్మా సిబ్బంది ప్రతి ఒక్కరూ గ్రూప్ ఫార్మేషన్, ఫైనాన్సింగ్, గ్రౌండింగ్, బుక్ కీపింగ్ మొదలైన ప్రక్రియలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. అంతేకాకుండా.. మండలాల్లో సచివాలయాల వారీగా ఎన్ని స్వయం సహాయక సంఘాలు వున్నాయనే వివరాలను అందజేయాలన్నారు. స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేస్తూ.. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా సంపూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డీఆర్డీఏ డిపిఎంలు, ఏ.పి.డి.లు, డి.ఆర్.డి.ఎ., ఏరియా కో-ఆర్డినేటర్లు, డి.పి.యం.లు, ఎ.పి.యం.లు, మెప్మా సీఎంఎంఎస్ లు, సి.సి.లు పాల్గొన్నారు.

27న అంగన్‌వాడీల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈ నెల 27 వ తేదీన విజయ వాడ లో ఏఐటీయూసీ, ఐఎఫ్టియు అంగన్‌వాడీ సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా కన్వీనర్ నాగేశ్వరి కో కన్వీనర్ సరోజనమ్మ కోరారు. శనివారం రాయచోటి స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికలపుడు జగన్ మోహన్ రెడ్డి తెలంగాణకన్నా వెయ్యి రూపాయలు అదనంగా వేతనం ఇచ్చి ఎటువంటి ఇబ్బందులు లే కుండా చేస్తానని మాట ఇచ్చా దని, కాని ప్రస్తుతం తెలం గా ణలో వర్కర్ కు రూ. 13,650 లు, మినీ హెల్పర్స్‌కు రూ. 9 వేలు ఇస్తున్నారు. ఇక్కడ ఎపి లో వర్కర్ కు రూ. 11,500 లు, మినీ వర్కర్స్ హెల్పర్కి రూ. 7వేలు ఇస్తున్నారు. అంటే ఆయ న చెప్పిన ప్రకారం ప్రస్తు తం రూ.14,650 లు రావాలి. ఒక్కో వర్కర్‌కి నెలకు 3,150 రూపా యలు నష్టపోతున్నారు. మినీ, హెల్పర్ రూ. 3000 నెలకు నష్టపోతున్నారు. ఇది మాట తప్పడం కాదా? అని ప్రశ్నించారు. అనేక యాప్ లతో పనిభారం విపరీతంగా పెరిగిందని, అదనపు శ్రమ, మానసిక ఒత్తిడి, రాజకీయ వేధింపులు, ఇతరుల పెత్తనం పెరిగిపోయాయన్నారు. అంగన్ వాడీలను చాలా చులకనగా చూస్తు అగౌరవ పరుస్తున్నారన్నారు. శెలవులు అడిగితే ఇవ్వరు. చివరికి యూనిఫామ్ కూడా ప్రభుత్వాలు మారినప్పుడల్లా మారిపోతున్నాయి. పోలీసులు, ఆర్టీసి డ్రైవర్లు, కండక్టర్లు, పంచాయతీ హెల్త్ వర్కర్లకు ఇచ్చినట్లుగా ఒకే రకమైన నాణ్యమైన యూనిఫామ్ అంగన్వాడీలకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుజాత, అనురాధ, సునీత,భారతి, రామతులసి,నిత్య, స్వర్ణ కుమారి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

22న చలో సీడీఎంఏ ధర్నాను జయప్రదం చేయండి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-బద్వేల్ : రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం పై ఈనెల 22వ తేదీన చలో విజయవాడ సీడీఎంఏ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమానికి మున్సిపల్ కార్మికులందరూ కార్యక్రమంలో పాల్గొనాలని ఏఐటియుసి పిలుపునిచ్చింది. అందులో భాగంగా బద్వేల్ పట్టణంలోని మున్సిపల్ కార్మికుల గేట్ మీటింగ్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈరోజు మున్సిపల్ కార్మికులకు ఏ ఒక్క సమస్యను కూడా పరిష్కరించకపోగా అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని కూడా నిలబెట్టుకోకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు జగన్మోహన్ రెడ్డి ఎన్నో రకాల హామీలు ఇచ్చారు మేము అధికారం లేదు వచ్చిన వెంటనే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ బేద అభిప్రాయాలను చూడమని అందర్నీ పర్మినెంట్ చేస్తామని అన్నారు. కానీ మున్సిపాలిటీలోనే పనిచేస్తున్న ఇంజనీరింగ్ సెక్షన్ పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న వారిని బేద అభిప్రాయాలు చూసి పారిశుద్ధ్య కార్మికులకు 6000 మెడికల్ అలవెన్స్ ఇచ్చి ఇంజనీరింగ్ సెక్షన్ లో వాటర్ వై లైటింగ్ ఆఫీసు నిర్వహణ లాంటి ఎన్నో సేవలందిస్తున్న కార్మికులకు మాత్రం మెడికల్ అలవెన్స్ ఇవ్వలేదు ఇలా ఒకే సంస్థలో పనిచేస్తున్న కార్మికుల పట్ల కూడా భేదాభిప్రా యాలు చూడడం సరైనది కాదని మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించేం తవరకు పోరాటాలు కొనసాగిస్తామని వారు అన్నారు. ఈ నెల 22వ తేదీన జరగబోయే సిడిఎంఏ కార్యాలయం ఎదుట ధర్నాను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య కోశాధికారి నరసయ్య నాయకులు నరసింహులు జేవి రామస్ రావు రమణ నాగేంద్రబాబు పెంచలయ్య బాబి ప్రసాద్ కార్మికులు పాల్గొన్నారు.

అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం..

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నదానం గొప్ప కార్యక్రమం అని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకుడు, టిటిడి మాజీ పాలకవర్గ సభ్యులు సుగవాసిప్రసాద్ బాబు అన్నారు. శ్రావణమాసం మొదటి శనివారం పురస్కరించుకొని రాయచోటీ పట్టణంలో ని గాలివీడు రోడ్డు మార్గంలో గ్రూప్ థియేటర్ సమీపంలో మాండవ్యనది ఒడ్డున వెలిసిన శ్రీప్రసన్నాంజనేయ స్వామి ఆలయం నందు ఆలయ ధర్మకర్తలు మాజీ ఎంపీ సుగవాసి పాలకొండరాయుడు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రసాద్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతు పవిత్రమైన శ్రావణ మాసంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనియమం అన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సూచించారు.ప్రముఖ ఆలయ కమిటీ సభ్యులు వాకా అన్నయ్య వీరికి ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుగవాసి శ్రీనివాసులు, మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవి, ప్రవీణ్ రాజు, కటారు శివ,జనార్ధన్, ఆఫ్రోజ్ పాల్గొన్నారు.

ఏపీఎన్ఆర్టీఎస్ సహకారంతో స్వస్థలం చేరిన కడప పట్టణ వాసి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వై.యస్.ఆర్.జిల్లా శివానంద పురం కాలనీ పుట్లంపల్లి రవీంద్ర నగర్‌కు చెందిన ఉత్తరాది లక్ష్మీదేవి 2018 వ సంవత్సరం లో ఇంటి పని నిమిత్తం (హౌస్ మెయిడ్) కువైట్ వచ్చిందనీ, మెడికల్ ఫెయిల్ అవ్వడంతో అకామా (రెసిడెన్సీ) తగలలేదు. మెడికల్ ఫెయిల్ అయిన వారు ఎటువంటి పరిస్థితుల్లో స్వస్థలం రావలసిందే కువైట్ లో ఉండే దానికి లేదు. ఈ విషయం తెలుసుకున్న లక్ష్మిదేవి తాను ఇండియా వెళ్లి పోతే ఇంటి పరిస్థితి బాగా లేదు నా పై నమ్మకంతో కువైట్ పంపించారు. ఎక్కడో ఒక చోట పని చేసి కుటుంబ సభ్యులను అండగా నిలబడాలి అని భావించి కువైట్ ఇంటి నుంచి పారిపోయి అక్కడ ఇక్కడ పని చేసుకుంటూ ఇంటికి కొంచెం డబ్బులు పంపించి తాను కూడా జీవనం సాగిస్తూ వచ్చారు. ఏలగోలాగ 5 సం" కష్టపడింది. ఇక పోలీస్ చెకింగ్ లు ఎక్కువ ఉన్నాయి పోలీస్ చేతులకు పట్టు బడితే కష్టమని భావించి తన పరిస్థితిని కువైట్ వైకాపా కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి, ఎపిఎన్ఆర్‌టిఎస్ రీజినల్ కో ఆర్డినేటర్ నాయని మహేష్ దృష్టికి తీసుకొని వెళితే వారు భారత రాయబార కార్యాలయ అధికారులతో మాట్లాడి స్వస్థలానికి పంపించడం జరిగిందనీ ఎపిఎన్ఆర్‌టిఎస్ డైరెక్టర్ బి.హెచ్.ఇలియాస్ తెలిపారు. ఇండియన్ అంబాసి పేపర్ వర్క్ పూర్తిగా సామాజిక కార్యకర్త చింత రెడ్డయ్య రెడ్డి పూర్తి చేసి ఈ నెల 18 న కువైట్ నుంచి బయలు దేరి 19 న స్వస్థలం చేరారు. టికెట్ డబ్బులు లక్ష్మీదేవి భరించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి మాట్లా డుతూ మన ముఖ్య మంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి మార్గ దర్శకత్వంలో నడుస్తున్న ఎ పి ఎన్ ఆర్ టి ఎస్ తెలుగు వారి సమస్యలను పరిష్కరిస్తున్నం దుకు ముఖ్య మంత్రికి రుణపడి ఉంటామని వారికి మా దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలుపుతూ ఎ పి ఎన్ ఆర్ టి సొసైటీ చైర్మన్ మేడపాటి వెంకట్‌కి, సీఈఓ. హేమలత, డైరెక్టర్ ఇలియాస్ ముఖ్యంగా నేను సురక్షితముగా స్వస్థలం చేరేందుకు సహకరించిన ఇండియన్ అంబాసి అధికారులకు, కువైట్ కన్వీనర్ బాలిరెడ్డికి, రీజినల్ కో ఆర్డినేటర్ మహేష్ రెడ్డికి, సామాజిక కార్యకర్త రెడ్డయ్య రెడ్డికి ధన్య వాదాలు తెలిపారు.

రాయలసీమ ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టుల గురించి, తాగునీటి గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం వైసీపీ ప్రధాన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల రూపశిల్పి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించన ప్రాజెక్టులు తప్ప చంద్రబాబు ప్రారంభించిన ప్రాజెక్టులు లేవన్నారు. రాయలసీమలో సాగునీరు, తాగునీరు ఇవ్వకుండా నిర్వీర్యం చేశారని తీవ్రంగా విరుచుకుపడ్డారు.కాలువ పనుల్లో ఎక్కువ శాతం వైయస్సార్ హయాంలోనే పూర్తి అయ్యాయన్నారు. చంద్రబాబు గాలేరు నగరి సాగునీటి ప్రాజెక్టును గాలికి వదిలేశారని విమర్శించారు. చంద్రబాబు హయాంలో 59 టీఎంసి లు,91 టీఎంసి లు నీళ్లు వచ్చాయి ,2019-20 లో 179 టీఎంసి లు ,2021 లో 134 టీఎంసి లు,2022 లో 116 టీఎంసి లు ,2023 లో 123 టీఎంసి లు నీళ్లు తెచ్చిన ఘనత జగన్ కు దక్కిందన్నారు.జగన్ ప్రభుత్వం పై ఎల్లో మీడియానే పగబట్టిందని అందుకే విద్వేషపూరిత రాతలు రాస్తున్నారని విమర్శించారు. పిచ్చి రాతలతో బురద జల్లేందుకు ప్రయత్నిస్తే సహించబోమని హెచ్చరించారు. విజన్ 2047 హామీలను అధికారంలో ఉన్నప్పు డు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. 2014-19 మధ్య అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. చంద్రబాబు హయాంలో అన్ని రంగాలలో రాష్ట్రాన్ని దివా లా తీయించారని ధ్వజమెత్తారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టా త్మకంగా చేపట్టిన సంక్షేమ పాలనకు ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారని నిప్పులు చెరిగారు.చంద్రబాబు కథ త్వరలో ముగుస్తుంది రాజకీయ సన్యాసం తప్పదన్నారు.ఈ సమావేశంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఎపి టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ, జడ్పీటిసి పాలెంకోట రత్నమ్మ, ఎంపిటిసి జనార్దన్ రాజు,పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు,గిరిజన సంఘం నాయకులు పాలెంకోట చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.